# దళితుల ఆత్మగౌరవ పోరాటానికి ఢిల్లీ మార్గం

**నీలగిరి వార్త**

మన కోసం మన వార్త

03

సోమవారం

17.11.2025

## ఎల్కతుర్తి ఎమ్మార్పీఎస్ నాయకుల శక్తివంతమైన పయనం

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ ఆ ఘటనపై దేశవ్యాప్తంగా వ్యక్తమవుతున్న ఆగ్రహానికి మద్దతుగా న్యూఢిల్లీ జంతర్ మంతర్‌లో సోమవారం జరుగనున్న దళితుల ఆత్మగౌరవ ప్రదర్శనలో పాల్గొనడానికి ఎల్కతుర్తి ఎమ్మార్పీఎస్ నాయకులు ఢిల్లీకి బయలుదేరారు మండల కన్వీనర్ అడ్డూరి అనిల్ మాదిగ కో కన్వీనర్ బొంకూరి కార్తీక్ మాదిగ ఆధ్వర్యంలో కార్యకర్తల బృందం ఆదివారం కాజీపేట రైల్వే స్టేషన్ నుండి ప్రయాణం ప్రారంభించింది ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ అత్యున్నత పదవులు వచ్చినా కూడా కులవివక్ష ఇంకా కొనసాగుతూనే ఉందని సీజేఐపై దాడి దళిత సమాజ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఘటన అని పేర్కొన్నారు రాజ్యాంగ పరిరక్షణ కోసం జరుగుతున్న దేశవ్యాప్త ఉద్యమానికి తమ వంతు మద్దతు తెలియజేస్తూ ఢిల్లీ ప్రదర్శనలో పాల్గొంటున్నట్లు తెలిపారు ప్రయాణంలో చిలుముల రమేష్ మాదిగ అడ్డూరి నవీన్ మాదిగ శ్రీకాంత్ మాదిగ ప్రశాంత్ మాదిగ గాంగరపు రాజు మాదిగ మైస ప్రశాంత్ మాదిగ శనిగరపు వంశీ మాదిగ బొంకూరి రాజేష్ మాదిగ క్రాంతి మాదిగ తదితరులు ఉన్నారు




# విజయవంతమైన బీసీ అక్రోష సభ







- హాజరైన జస్టిస్ ఈశ్వరయ్య, రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ చిరంజీవులు, విశారదన్ మహారాజ్.
- గర్జించిన బిసి నాయకులు, మేధావులు , విద్యా వేత్తలు.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి వేదికగా శనివారం రోజున గల్లి నుండి ఢిల్లీ దాకా వినిపించే విధంగా బీసీలంతా ఒక్క తాటిపై ఏకమై కామారెడ్డి లోని సత్య కన్వెన్షన్ లో బీసీ ల 42 శాతం రిజర్వేషన్ వచ్చేంతవరకు తెగించి కొట్లాడే అని....ఒకే గొంతుకై నినదించారు "జై బీసీ...జై జై బీసీ " అంటూ సభా వేదిక మారు మోగింది, అందరూ ఒకటై కాంగ్రెస్ ,బిజెపి, బీఆర్ఎస్, మూడు పార్టీలను ఎండగట్టారు... వేదికపై విచ్చేసినటువంటి ముఖ్య అతిథులు , అతిథులు బిసి బడుగు బలహీన వర్గాలకు ఆధ్యులు , పూజ్యులైనటువంటి నాయకులను ఒక్కసారి స్మరించుకొని జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు... జస్టిస్ ఈశ్వరయ్య గారు మాట్లాడుతూ మనమెంతో మనకంత అనే నినాదం తో మనము ముందుకెళ్లాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఇంట లెక్చువల్ చేసి చైర్మన్ ఐఏఎస్ ఆఫీసర్ చిరంజీవి మాట్లాడుతూ 42 శాతం చట్ట చవ్వల్లో రిజర్వేషన్ పాస్ అయ్యేంతవరకు ఏ పార్టీని లెక్క చేయకుండా ముందడుగు వేసి తెగించి కొట్టాలని ఉపదేశించారు అదేవిధంగా విశారదన్ మహరాజ్ మాట్లాడుతూ అన్ని పార్టీలకు మనము సపోర్ట్ చేశాము అందరికీ ఓటేశాము కానీ అందరూ మనల్ని వాడుకున్నారు తప్ప మనకు తగిన ప్రాధాన్యత ఇప్పటివరకు ఏ పార్టీ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు... రాష్ట్రంలో ఐదు శాతం ఉన్నవారు అందలమెచ్చారు 10 శాతం ఉన్నవారు అందల మేరికారు 12 శాతం ఉన్న వాళ్లకు ప్రాముఖ్యత ఉంది 57% ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అడిగితే జీర్ణించుకోలేకపోతున్నారు ఇది ముమ్మాటికి అగ్రవర్ణాలకుట్రే అని గొంతేతి నినదించారు , బీసీ జేఏసీ నాయకులు ఇది ఆరంభం మాత్రమే ఇక నుండి కలిసి కట్టి తెగించి కొట్లాడుడే 42 శాతం రిజర్వేషన్ దక్కించుకోవాలని ఏకతాటిపై నడిచి ముందుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుండి అన్ని కుల సంఘ నాయకులు బీసీ జేఏసీ ముఖ్య నాయకులు సినిమా డైరెక్టర్ శంకర్ మరియు ఉస్మానియా యూనివర్సిటీ మేధావి వర్గం అదేవిధంగా ఆకుల శ్రీనివాస్ మామిళ్ల అంజయ్య బాలరాజు గౌడ్ ఎంజి వేణుగోపాల్ బాలా అర్జున్ గౌడ్ డాక్టర్ పుట్ట మల్లికార్జున్ హరి కిషన్ గౌడ్ సబ్బని కృష్ణ హరి సంపత్ గౌడ్ మహేష్ శ్రీధర్ గౌడ్ రమేష్ గంగారాం తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ గ్రామం హరిజన బస్తీ సమస్యలపై పర్యటించిన చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామం హరిజన బస్తీలో రోడ్డు మరియు డ్రైనేజీ సమస్యలను బస్తీ వాసులు తెలియజేయడంతో, బస్తీ లో పర్యటించి సమస్యల వివరాలను తెలుసుకుని,సమస్యను తక్షణమే పరిష్కరించాలని బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి. సంబంధిత అధికారులను కోరారు.ఈ కార్యక్రమం లో బస్తీ అధ్యక్షులు గుడ్డి బలరాం,పెద్దింటి సాయిలు,బి బాలరాజు,జి.పరమేష్,ఏ.యాదయ్య,నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్, నల్లనాగుల కృష్ణ, ఏ.రమేష్, జి.రాకేష్,కే.రవి,పి.శ్రీహరి, పి.సత్యనారాయణ,మధుకర్ తదితరులు పాల్గొన్నారు.



# కష్టజీవుల పార్టీ ప్రజా పోరాటాల పార్టీ సిపిఐ

- వంద సంవత్సరాల సభను విజయవంతం చేయాలి...
- రంగాచారి విగ్రహం కి పూలమాల వేసి నివాళులర్పించారు..

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త...**

సిపిఐ వందేళ్ల సభను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలి ఉల్లా ఖాద్రి వారన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రం లో నిన్న ఈరోజు జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ భారీ ర్యాలీ మరియు బహిరంగ సభ రాత్రి 8 గంటలకు నిర్వహించడం జరిగింది. ఈ బహిరంగ సభకు కామారెడ్డి సిపిఐ జిల్లా కార్యదర్శి . ఎల్. దశరథ్ అధ్యక్షత వహించగా ఈ సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ గారు మాట్లాడుతూ 100 సంవత్సరాలుగా పూర్తి చేసుకున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీని దేశంలో ఇప్పటివరకు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ ప్రజల ఆదరణ పొందిందని సిపిఐ త్యాగం వెలకట్టలేనిదని నిజాం పాలను వ్యతిరేకంగా అనేక పోరాటాలు తెలంగాణ ఉద్యమం పోరాటాలు సాయుధ పోరా టాలు నిర్వహించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీని అదేవిధంగా కామారెడ్డి జిల్లాలో అనేక సమస్యలపై నిరంతరం పోరాటం నిర్వ హించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి ఉన్నదని ఆమె అన్నారు డిసెంబర్ 26న ఖమ్మం లో జరిగే వందల సంవత్సరాల సభను విజయవంతం చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అంబానీ ఆదరణలకు కేంద్ర ప్రభుత్వం దేశాన్ని మరోసారి తాకట్టు పెడుతుందని అదేవిధంగా నిత్యవసర ధరలు అనేక ప్రజా సమస్యలు పట్టించుకోకుండా హిందుత్వం ఏజెండగా పనిచేస్తుందని అలాగే ప్రజల కోసం పనిచేస్తున్న నక్సలైట్ పార్టీ నాయకులను పట్టుకొని చంపుతున్నారని అడివిలో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పచెప్పి అమిత్ షా మోడీ లు భారతదేశాన్ని మరోసారి అంబానీ ఆదాని చేతిలో కార్పొరేట్ శక్తుల చేతులు పెట్టారని కనీసం ఉద్యోగాలు లేక నిరుద్యోగులు యువకులు ప్రజలు పట్టణాల్లో కూలీలుగా మారారని ఆమె అన్నారు అన్ని రంగాలను ప్రైవేటీకరిస్తూ ప్రశ్నించే గొంతులను అర్బన్ నక్సలైట్ పేరుతో అరెస్టు చేయడం ఎన్కౌంటర్లు చేయడం జరుగుతుందని ఆమె అన్నారు అదేవిధంగా కామారెడ్డి జిల్లాలో భారీ వర్షంతో రైతు పంటలు వర్షంతో దెబ్బతిన్న ఇప్పటివరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు నష్టపోయిన ప్రజలకు ఇప్పటివరకు ఎలాంటి కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్ర ప్రభుత్వం నుండి సహకరించలేదని ఆమె అన్నారు అదేవిధంగా ముందు ముందు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించాలని ఆమె పిలుపునిచ్చారు ఈరోజు కామారెడ్డి తెలంగాణ సాయుధ పోరాట అమర వీరుడు పనిహారం రంగాచారి గారికి కామారెడ్డి మున్సిపల్ వద్ద నివాళులర్పించి అనంతరం నిజం సాగర్ చౌరస్తా చాకలి ఐలమ్మకు నివాళులర్పించి రెండవ రోజు జాతాలు కామారెడ్డిలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి పాటలతో కామారెడ్డి జిల్లా ప్రజలను ఆకట్టుకున్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలి ఉల్లాఖాద్రి సిపిఐ రాష్ట్ర నాయకులు .భూమయ్య సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి ఎల్. దశరథ్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దుబాస్ రాములు సిపిఐ జిల్లా నాయకులు కే శ్రీనివాస్ .రాజు రెడ్డి ఎం. దేవయ్య జి. మల్లేష్ ఎం రాజమణి ఎండి రఫీక్ సురేష్ దేవరాజు లక్ష్మణ్ రమేష్ నర్సింలు సందీప్ నాగమణి స్వప్న రేఖ ఈశ్వర్ రాములు ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి ఉప్పలయ్య బృందం పాల్గొనడం జరిగింది జిల్లా నుండి ప్రజాసంఘాల నుండి కార్మిక సంఘాల నుండి బస్సు జాత లో పాల్గొనడం జరిగింది.




## జాతీయ మానవ హక్కుల సంఘం కుత్బుల్లాపూర్ మండల్ ఉపాధ్యక్షులు గా చించొలే సాయికుమార్

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**



జాతీయ మానవ హక్కుల సంఘం కుత్బుల్లాపూర్ మండల్ ఉపాధ్యక్షులు గా గాజులరామారం బాలయ్య నగర్ కి చెందిన చించొలే సాయికుమార్ కి తెలంగాణ రాష్ట్ర చైర్మన్ నవోదయ సిద్దార్థ నియామక పత్రాన్ని అందించారు.సాయికుమార్ మాట్లాడుతూ కతుబుల్లాపూర్ మండలం లో మానవ హక్కులను కాపాడతనని, అందురు సోదరా భావం తో కలిసి మెలిసి ఉండేలాగా తన వంతు కృషి చేస్తానని అన్నారు, అనంతరం ఆయనను మానవ హక్కుల సంస్థ సభ్యులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మేడ్చల్ డిస్ట్రిక్ట్ అధ్యక్షులు డా. బొర్రాన్ బాబు రావు గారు, సాయికిరణ్,ఫెరోజ్ అలీ, మొహ్మద్ ఖురేషి, విజయ్, నందన్, మహేష్, భీంరావు, దిగంబర్ గారు పాల్గొన్నారు

# శభాష్ జిల్లా పోలీస్

- సిబ్బందిని అభినందించిన ఎస్పీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రాత్రుల్లో విధులు నిర్వహిస్తున్న పోలీసులను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర స్వయంగా టీ, నీళ్ల బాటిల్స్ పంపిణీ చేసి అభినందించారు. అసలే చలికాలం కావడం, రాత్రి సమయాల్లో క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన ఎస్పీ విశాల హృదయంతో స్పందించారు. సుమారు 1500 మంది సిబ్బందికి అధిపతిగా ఉన్న ఆయన, ఉన్నతాధికారిగా తన బాధ్యతలకు అదనంగా మానవత్వాన్ని ప్రదర్శించి సిబ్బంది హృదయాలను గెలుచుకున్నారు. సాధారణంగా రాత్రి సమయాల్లో విధుల్లో ఉన్న సిబ్బందికి టీ, కాఫీ, నీళ్లు వంటి ప్రాథమిక అవసరాలు కూడా సకాలంలో లభించడం కష్టం. ఈ విషయాన్ని గమనించిన ఎస్పీ శనివారం అర్ధరాత్రి రాత్రి రెండు గంటలకు సిబ్బంది పడుతున్న శ్రమను చూసి చలించి పోయారు. తక్షణమే స్పందించిన ఆయన, స్వయంగా తన నివాసం వద్ద టీ తయారు చేయించి సిరిసిల్ల రోడ్డు, రామారెడ్డి రోడ్డు, ఎల్లారెడ్డి రోడ్డు పరిధిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి అర్ధరాత్రి సమయంలో తన చేతుల మీదుగా టీ, నీళ్ల బాటిళ్లను అందించారు. ఈ ఆకస్మిక, మానవతా దృక్పథంతో కూడిన చర్య సిబ్బందిని ఆశ్చర్యానికి గురిచేసింది. కేవలం విధులు నిర్వహిస్తే సరిపోతుందనుకునే నేటి ఉన్నతాధికారుల పరిస్థితులకు భిన్నంగా, జిల్లా బాస్ స్వయంగా తమ యోగక్షేమాలను పట్టించుకోవడం పట్ల సిబ్బంది తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. ఎస్పీ ఈ చొరవ పోలీసు వర్గాలలోనే కాకుండా ప్రజల నుండి కూడా ప్రశంసలు అందుకోవడానికి కారణమైంది. ఈ సంఘటన జిల్లా పోలీసు శాఖలో నూతన ఉత్తేజాన్ని నింపింది. ఇలాంటి ఉన్నతాధికారి తమకు బాస్‌గా ఉండటం పట్ల జిల్లా పోలీసు సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## ఆపద సమయంలో ఆరోగ్య రక్ష ఎల్వోసీ బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

130 – సుభాష్ నగర్ డివిజన్ కు సూరారంకు చెందిన బోగిని రవి, సబేరా భానులు గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి బాధితులు బోగిని రవి(1,50,000/- రూపాయలు), సబేరా భాను (75,000/- రూపాయలు) లకు రూపాయలను మంజూరు చేయించగా చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో డివిజన్ కు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు బాధితుడికి ఎల్వోసీ మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ఆపద సమయంలో ఆరోగ్య రక్ష ఎల్వోసీ అని, అత్యవసర సమయంలో ఆసుపత్రి వైద్యానికి అర్హులైన ప్రతీ ఒక్కరూ ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, నాయకులు బలరామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శివాజీ, ఇస్మాయిల్, గుబ్బల లక్ష్మీనారాయణ, ప్రభాకర్, శివా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# కొండాపూర్ లో కాపు, మున్నూరు కాపు కార్తీక మాసం వనబోజనాలు





**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ లోని శ్రీరాం నగర్ కాలనీ లో నిర్వహించిన కాపు, మున్నూరుకాపు సంఘాల వనబోజనాలు ఐక్యమత్యాన్ని, స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. కార్యక్రమం లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న చిన్నారులకు మెమంటోలు అందజేసారు. కొండాపూర్ డివిజన్లో గత ఐదు సంవత్సరాలుగా వనభోజన కార్యక్రమాలు ఏర్పాటు చేసి కాపు. మున్నూరు కాపు లను ఒకే వేదికపై తీసుకువచ్చి కుటుంబ సభ్యులుగా కలిసి ఉంటున్నామని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నారని డివిజన్ అధ్యక్షులు శివకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కంటెస్టెంట్ ఎంపీ గాలి అనిల్ కుమార్. శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్, కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్. సుప్రజ గ్రూప్ చైర్మన్ టి. ప్రవీణ్ , గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాఘవరావు. ప్రీతం. కొండాపూర్ కాపు సంఘం అధ్యక్షులు కత్తుల శివకుమార్, వెంకటరమణ, వెంకటేష్, శ్రీను, చందు, జనార్దన్, సంస్కృతి స్కూల్ చైర్మన్ మంగళారపు లక్ష్మణ్ , తిరుపతి రెడ్డి, విజయ, ఆదిలక్ష్మి, దేవిక, రమా. శ్రీదేవి, మాధవి, కాపు , మున్నూరు కాపు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# బాచుపల్లి లో కాకతీయ ఇండో గ్లోబల్ ఫౌండేషన్ 12వ వార్షికోత్సవం పాల్గొన్న ప్రముఖులు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

కాకతీయ ఇండో గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ పొట్లూరి శ్రీనివాస్ అధ్యక్షతన 12వ వార్షికోత్సవం బాచుపల్లి కాసాని గ్రౌండ్ లో శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాల్లో ఆలిండియా కాంగ్రెస్ కార్యదర్శి, ఒరిస్సా కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ జెట్టి కుసుమ కుమార్, సినీ నటులు మాగంటి మురళీమోహన్ , సినీ నటులు రాజేంద్రప్రసాద్ , సినీ నిర్మాత బండ్ల గణేష్ , రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షురాలు శ్రీమతి కొల్లి మాధవి , తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో మెంబర్ టి దశరథ జనార్ధన్ , కాసాని వీరేష్ ముదిరాజ్, బొల్లినేని సీనయ్య,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొవ్వ సత్యానారాయణ తో కలిసి ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ పాల్గొనడం జరిగినది. వివిధ రంగాల్లో విశిష్ట సేవలను అందించిన వారికి అవార్డ్ లు అందించి వారిని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కార్యక్రమంలో పాల్గొన్న అతిరథమహారథులను వేదిక పైకి ఆహ్వానించి వారిని శాలువాలతో సత్కరించారు. అనంతరం వారు ఇండో గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ పొట్లూరి శ్రీనివాస్ నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు ప్రోత్సాహక అవార్డులను అందించడం అభినందనీయం అని వారి ఫౌండేషన్ సేవలను కొనియాడుతూ 12 వ వార్షికొత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యాయక్రమంలో మియాపూర్ 108 డివిజన్ నుండి ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్, పటాన్ చెరువు లింగంపల్లి చందానగర్ మియాపూర్ కమ్మ సంఘం ఉపాధ్యక్షులు డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ , ప్రసాద్ ఫౌండేషన్ మెంబర్లు ఎం ఆర్



కే చౌదరి, దొప్పలపూడి వినోద్ చౌదరి, రావెల్ల శ్రీను చౌదరి, శ్రీకాంత్, పెద్దబాబు, తులసి, బాలు, రాజేష్, అభిజిత్ ,సింహాచలం ,ప్రశాంత్ లు పాల్గొన్నారు.

# గాజులరామారంలో పద్మశాలి బాంధవుల ఐక్య సమావేశం విజయవంతం





**డివిజన్ స్థాయి సంఘం ఏర్పాటు పై కీలక నిర్ణయాలు**

**ఈనెల 19వ తేదీ బుధవారం కార్తిక మాస వనభోజనాల ఏర్పాట్లపై చర్చ**

**నీలగిరి వార్త ప్రతినిధి**
**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

పద్మశాలి కుల బాంధవుల రెండవ సమావేశం ఆదివారం గాజులరామారం డివిజన్ పరిధిలోని మల్లారెడ్డి నగర్ ఫేస్-1, రోడ్ నెంబర్-5లో ఉన్న కస్తూరి బాలరాజు ఇంటి వద్ద విజయవంతంగా జరిగింది. ఈ సమావేశానికి వంద మందికి పైగా పద్మశాలి బంధువులు హాజరై ఐక్యత శక్తికి నిదర్శనంగా నిలిచారు.

**- సంఘ బలోపేతంపై చర్చలు**

పద్మశాలీల ఐక్యత, పద్మశాలీల అభివృద్ధి అనే ధ్యేయంతో ఈ సమావేశంలో డివిజన్ స్థాయి పద్మశాలి సంఘాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరంపై సభ్యులు విస్తృతంగా చర్చించారు. బలమైన సంఘం ద్వారానే సమస్యల పరిష్కారం, సేవా కార్యక్రమాల నిర్వహణ మరింత సమర్థవంతంగా జరుగుతుందని పాల్గొనిన వారు అభిప్రాయపడ్డారు.

**- కార్తీకమాస వనభోజనాల ఏర్పాట్లపై**

ఈనెల 19వ తేదీ బుధవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు గాజులరామారంలోని పెద్దమ్మ ఆలయ ప్రాంగణంలో జరగనున్న కార్తీక మాస వనభోజనాల కార్యక్రమంపై ఏర్పాటు చేయాల్సిన బాధ్యతలు, సమన్వయ చర్యలపై సభ్యులు చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశాన్ని కస్తూరి బాలరాజు, సాయినాథ్ నేత, తెలంగాణ సాయి , సీనియర్ జర్నలిస్టు శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టు టి రమేష్ నేతృత్వంలో నిర్వహించారు. ఈ సమావేశంలో రుద్ర దూలపా, పాపాన్ని కృష్ణ, ఎలిగేటి శ్రీదేవి, అరువ పాండు, అవిడపు సతీష్, నాగభూషణం, రాజశేఖర్ శేకర్ సౌండ్స్,వంగరి అఖిల్,బుర్ల ముకేశ్, టి రమేష్ , డివిజన్ పద్మశాలి బాంధవులు భారీగా పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేసినందుకు నిర్వాహకులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రగతి సెంట్రల్ స్కూల్ నుండి జగన్ స్టూడియో వరకు ఉన్న రహదారి సమస్య కు పరిష్కారం

**నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి సెంట్రల్ స్కూల్ నుండి జగన్ స్టూడియో వరకు ఉన్న రహదారి పూర్తిగా పాడువటంతో ట్రాఫిక్ సమస్యలు మరియు ఆక్సిడెంట్స్ జరుగుతున్నవి అని కాలనీ వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి సీసీ రోడ్ , డివైడర్ మరియు సెంట్రల్ లైటింగ్ పనులకు నిధులు మంజూరు చేయించారు . 22 వ డివిజన్ అధ్యక్షులు వరగాని వాసు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మరియు అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడా శ్రీనివాసరావు , ఆలేటి శ్రీనివాసరావు , సాంబశివరావు , వీరయ్య , మధు , సత్య , బాల్ రెడ్డి , మల్లేష్ మతం, మరియు కాలనీ వాసులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ టి ఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని అభినందించిన మాజీ

**ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మరియు కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్**

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో గాజులరామారం డివిజన్ ఎన్ టి ఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్,కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు..అనంతరం కూన శ్రీశైలం గౌడ్ ఎన్ టి ఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులను శాలువాలతో సత్కారించి శుభాకాంక్షలు తెలిపారు..ఈ కార్యక్రమంలో అడ్వైజర్ పి . అంజన్ గౌడ్, అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్, ఉపాధ్యక్షులు మిర్జా అజ్మాత్ బైగ్, వీరేష్ గౌడ్,జనరల్ సెక్రటరీ అబ్దుల్ రజాక్, జాయింట్ సెక్రటరీ లక్ష్మణ్ గౌడ్, షబ్బీరుద్దీన్, శ్రీనివాస్ గుప్తా, సయ్యద్ బారి, ట్రేసరర్ శ్రీనివాస్ గౌడ్, సల్మాన్, ఆర్గనైసింగ్ సెక్రెటరీస్ మరియు ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు..



## కనక దుర్గా కాళీ మాతా ఆలయంలో భక్తుల సౌకార్యర్థం నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణం..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

మియాపూర్ బస్ బాడీ వద్ద గల శ్రీ కనకదుర్గ కాళిమాత ఆలయంలో భక్తులు కాళ్ళు కడుకోవడానికి పడుతున్న ఇబ్బందులను చూసి శ్రీ కనకదుర్గ కాళిమాత టెంపుల్ కమిటీ అధ్యక్షులు రాచమళ్ళ క్రిష్ణ గౌడ్ దంపతులు తమ సొంత నిధులతో భక్తులు సౌకార్యర్థం కాళ్ళు కడుకోవడానికి వాటర్ ట్యాంక్ ను ఏర్పాటు చేసి ఆదివారం రోజు ప్రారంభించడం జరిగింది, ఈకార్యక్రమంలో ఆలయ ప్రధాన సలహాదారుడు ఉప్పల.ఏకాంత్ గౌడ్, ట్రెసరి ఈమనియల్ రాజ్, సెక్రటరీ పాపిరెడ్డి, రాంచందర్ గౌడ్, బాబు గౌడ్, రేకమ్మ, చందన, అనోక్, సుభాన్ గౌడ్, నవీన్, తిమ్మయ్య ఆలయ అర్చకులు నాని, గిరి, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 22న వర్డ్ అండ్ డీడ్ జూనియర్ కళాశాల సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్

**హయత్ నగర్ నీలగిరి వార్త (నవంబర్ 16) :**

హయత్ నగర్ వర్డ్ అండ్ డీడ్ జూనియర్ కళాశాల 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ ఈనెల 22వ తేదీ సాయంత్రం 6 గంటలకు సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని కళాశాల యాజమాన్యం తెలిపారు. దీనిలో భాగంగా కళాశాల విద్యార్థిని, విద్యార్థులు 500 మందితో వర్డ్ అండ్ డీడ్ జూనియర్ కళాశాల నుండి హయత్ నగర్ వరకు సిల్వర్ జూబ్లీ అవేర్నెస్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ సీఐ నాగరాజు గౌడ్,వర్డ్ అండ్ డీడ్ సీఈవో ఎబినేజర్ థామస్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సునీత వినయ్, స్వరూప్ కుమార్, అనీ ప్రియదర్శిని, వెంకటరమణ రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## తాటి చెట్టుపై నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని జోగపూర్ గ్రామానికి చెందిన గీత కార్మికుడు పల్లి రవి గౌడ్ (52) ఉదయం ప్రమాదవశత్తు తాటి చెట్టు పై నుంచి జరిపడి తీవ్ర గాయాలయ్యాయి రవి కుటంబ పోషణ నిమిత్తం వృత్తి పనైనా తాటి చెట్లను ఎక్కి జీవనోపాధి పొందుతూ ఉంటున్న తరుణంలో రోజులగానే ఉదయం తాటి చెట్టు ఎక్కతున్న సమయంలో ప్రమాదవశాత్తు కిందపడగా తీవ్ర గాయా లయ్యాయి చుట్టూ ఉన్నవారు గమనించి రవి ని ఆసుపత్రికి తరలించారు.



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలి

## -బీసీ జేఏసీ డిమాండ్

నీలగిరి వార్త, సూర్యాపేట:-

బీసీలకు విద్య ,ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచడానికి పార్లమెంటులో బిల్లు పెట్టి రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలనే ప్రధాన డిమాండ్ తో రాష్ట్ర బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు ఆదివారం ఉదయం ఏడు గంటలకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సద్దలచెరువు ట్యాంక్ బండ్ నుండి ఎంజీ రోడ్డు లోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వరకు బీసీ జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో రన్ ఫర్ సోషల్ జస్టిస్ (మార్నింగ్ వాక్) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా బీసీ జేఏసీ కోఆర్డినేటర్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చలమల్ల నర్సింహ,టిజె ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంట్ల ధర్మార్జున్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాసరావు లు మాట్లాడుతూ.... బీసీలకు న్యాయబద్ధంగా రావలసిన జనాభా దామాషా ప్రకారం మేం ఎంతో మాకు అంత వాటాకై గత 40 సంవత్సరాల నుంచి పోరాటాలు చేస్తున్నామని




అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బీసీ డిక్లరేషన్ 42% రిజర్వేషన్లను రాజ్యాంగబద్ధంగా పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆలోచన చేస్తే ఎట్టి పరిస్థితుల్లో బీసీ సంఘాలు ఊరుకునేది లేదని అన్నారు. ఎన్నికలను బహిష్కరిస్తామని, అంతేకాకుండా మరో తెలంగాణ ఉద్యమాన్ని తలపించే విధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలను ఏకమై 48 గంటల రాష్ట్ర బందును నిర్వహించి రాష్ట్రాన్ని దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం అఖిలపక్ష రాష్ట్ర రాజకీయ నాయకులను ఢిల్లీకి ప్రధాని మోడీ వద్దకు తీసుకెళ్లి వారితో మాట్లాడి ఒప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇట్టి బి సి బిల్లును కేంద్రంలో అధికారం ఉన్న ప్రధానమంత్రి మోడీ కూడా తెలంగాణలో రాజకీయంగా ఆర్థికంగా వెనుకబడిన బీసీ వర్గాలను దృష్టిలో పెట్టుకొని బీసీ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి పెట్టి ఆమోదం తెలిపి చట్ట సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి బిసి వర్గాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగుంట్ల అయోధ్య, ఆకుల లవకుశ, నేరెళ్ల మధు, బీసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నిద్ర సంపత్ నాయుడు, నారబోయిన వెంకట్, కునుకుంట్ల సైదులు, బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, కోడి లింగ యాదవ్, తన్నీరు వాసుదేవ్, కందాల భాస్కర్, చిలువేరు నరసింహారావు, కోన యాదగిరి, మట్ట రమేష్ యాదవ్, పేరూరి రమణ, గట్ల సిద్ధప్ప, పల్స సైదులు గౌడ్, బత్తుల రమేష్, దూలం నగేష్, మిట్ట కోల యుగంధర్, బత్తుల దశరథ, పోలబోయిన కిరణ్, బడుగు లక్ష్మీనారాయణ విద్యార్థులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# చలో ఢిల్లీ దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన కార్యక్రమానికి బయలుదేరిన ఎమ్మార్పీఎస్ నాయకులు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 16

మునగాల:ఖమ్మం రైల్వే స్టేషన్ నుండిపద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు సుప్రీం కోర్టు న్యాయమూర్తి,బీ.ఆర్. గవాయి గారిపై జరిగిన దాడిని ఖండిస్తూ,దేశ రాజధాని ఢిల్లీ గడ్డపై జరిగే దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన కార్యక్రమానికి కోదాడ,నియోజక వర్గం నుండి బయలుదేరిన ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధిఏపూరి రాజు మాదిగ,కోదాడ నియోజకవర్గఇన్చార్జి,ఎంఎస్పి జిల్లాప్రధాన కార్యదర్శి, కొత్తపల్లి అంజయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, ఎంఎస్పి మునగాల మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ,ఎంఎస్పి జిల్లానాయకులు మెరిగ రామారావు,లు తదితరులు ఢిల్లీ తరలి వెళ్లారు.



# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చపోతే అసెంబ్లీకి నో ఎంట్రీ

## దువ్వ నవీన్,ఆప్ మునుగోడు నియోజకవర్గం ఇంచార్జి

నీలగిరి వార్త/ నల్గొండ జిల్లా బ్యూరో/ నవంబర్ 16



నారాయణపురం:కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో చూపిన ఉత్సాహం,6 గ్యారెంటీలు అంటూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో చూపాలని ఆప్ మునుగోడు నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ దువ్వ నవీన్ కోరారు. వృద్ధులకు 4000/- వరకు పెన్షన్ పెంచుతామని అని, మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి పేద మహిళకి నెలకి 2,500/- అని, అదేవిదంగా గ్యాస్ సీలిండర్ 500/-కే ఇస్తామని కాంగ్రెస్ పార్టీ మాట తప్పిందా న్నారు.ఈ నేపథ్యంలో నవీన్ మాట్లాడుతూ ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా 'జాడు చలావ్ యాత్ర' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆప్ రాష్ట్ర నాయకులు డాక్టర్ అన్సారీ,రాష్ట్ర అడ్వైసర్ కు తుబుద్దీన్ వీరాస్వామి, శివ, శ్రవణ్,తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ ఎస్ పార్టీ నాయకులు ప్రజా తీర్పును గౌరవించాలి

## తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

నీలగిరి వార్త, సూర్యాపేట:-

బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజా తీర్పును గౌరవించడం నేర్చుకోవాలని తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పటేల్ రమేష్ రెడ్డి నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల కాలంలో ఎనిమిది లక్షల కోట్ల అప్పు చేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం తక్కువ, కోట్లకు కోట్లు సంపాదించుకోవడం ఎక్కువ అనే విధంగా బిఆర్ఎస్ పదేళ్ల ప్రభుత్వం పాలన చేసిందని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో జూబ్లీహిల్స్ అభ్యర్థి వల్లాల నవీన్ యాదవ్ మీద ఎన్నో అబ ండాలు వేసిన చివరికి ప్రజలు బిఆర్ఎస్ కు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల పాలనకు ఈవిజయం నిదర్శనమని అన్నారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు పెడతారని తెలిపారు. గ్రామాలలో సర్పంచుల పదవులు అయిపోయి రెండు సంవత్సరాలు అవుతుందని, దాని వలన నిధులు రాక గ్రామాలు అభివృద్ధి లో ముందుకు వెళ్లడం లేదని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవు ను అఖండ మెజార్టీ తో గెలిపించిన జూబ్లీహిల్స్ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తాను జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో



రహమత్ నగర్ లో ఏడు బూతులలో ప్రచారం చేశానని, అక్కడ మంచి మెజార్టీ కూడా వచ్చిందని తెలిపారు. కేసిఆర్ కూతురు కల్వకుంట్ల కవిత ప్రెస్ మీట్ లో బిఆర్ ఎస్ ప్రభుత్వంలో మంత్రులు, ఎమ్మెల్యేలు కోట్లాది రూపాయలు ఎలా సంపాదించారో బహిర్గతం చేసిందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు 42% సీట్లు కాంగ్రెస్ పార్టీ తరపున ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, ఊర రామ్మూర్తి యాదవ్, మాజీ కౌన్సిలర్ వెలుగు వెంకన్న, జ్యోతి కరుణాకర్, నేరెళ్ల మధు, ఫరూక్, వల్దాసు దేవేందర్, భైరబోయిన శ్రీను, తండు శ్రీనివాస్,కుంచం అంజయ్య, యాట వెంకన్న, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు మృతి

మిర్యాలగూడ./ నవంబర్ 16 / నీలగిరి వార్త




ద్విచక్ర వాహనం అదుపుతప్పి ట్రాక్టర్ కింద పడి యువకుడు మృతి చెందిన సంఘటన వేములపల్లి మండల కేంద్రంలో ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ప్రకాశం జిల్లా వేటపాలెం మండలం అనుమల్లిపేట గ్రామానికి చెందిన బొడ్డు శ్రీనివాస్(34) ద్విచక్ర వాహనం పై నల్గొండ కు వెళుతుండగా మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్ లో వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడిపోయాడు. దీంతో వెనక నుంచి వస్తున్న ట్రాకర్ అతని మీదుగా వెళ్లడంతో అపస్మారకస్మితిలోకి వెళ్ళాడు. చికిత్స నిమిత్తం పోలీసులు స్థానికులు కాపాడే ప్రయత్నం చేశారు. అప్పటికే మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# అయ్యప్ప స్వాములకు భిక్ష

దేవరకొండ నీలగిరి వార్త

హరిహరపుత్ర మణికంఠ శబరి గిరి వాస శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి పూజ స్థానిక లిటిల్ ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ స్కూల్ కరస్పాండెంట్ చేరుపల్లి రాజేష్ రమ్యల దంపతుల నివాసంలో ఆదివారం అయ్యప్ప స్వామి పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించి స్వాములకు భిక్షను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వాముల కీర్తనలు భజనలతో భక్తి శ్రద్ధలతో నిర్వహించి దంపతులు గురుస్వాముల స్వాముల ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాత స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# సెంటినరీ ఓలివా చర్చి భవన నిర్మాణానికి 5000 ఆర్థిక సహాయం

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని రెండవ వార్డు లో నిర్మిస్తున్న సెంటినరీ ఓలీవా చర్చి నిర్మాణానికి నకిరేకల్ వాస్తవ్యులు ఉపాధ్యాయులు వంటేపాక రమణ రామ్ ఆదివారం చర్చిని సందర్శించారు. తనవంతుగా నిర్మాణానికి ఐదువేల రూపాయలు విరాళంగా చర్చి పెద్దలకు అందజేయడం జరిగింది .ఈ సందర్భంగా దాత ను శాలువాతో ఘనంగా సన్మానించి తమ వంతుగా ఆర్థిక సహాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. వీరి వీరిగా విరాళాలు అందించి నిర్మాణానికి తోడ్పాటు అందించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంకూరి సుగుణయ్య, పొట్ట విజయ్ కుమార్, దారం మనీ అంకూరి అర్జున్ ,అంకురి ప్రసాద్, ఆకులపల్లి అరుణ్, వస్కుల తిరుమలేష్, తదితరులు ఉన్నారు.




# లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం వితరణ

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణానికి చెందిన లయన్ కడారి బలరాములు లక్ష్మమ్మల గార్ల కుమార్తె శిరీష పుట్టినరోజు పురస్కరించుకొని దేవాలయానికి 6666 రూపాయలు చెల్లించి ఆదివారం దేవాలయంలోని స్వాములకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సెక్రటరీ లకుమారపు మల్లయ్య మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సభ్యుల జన్మదినాలు వివాహ వార్షికోత్సవాల సందర్భంగా స్వాములకు అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి చిలువేరు చంద్రమౌళి, లయన్ నీల బుచ్చయ్య, లయన్ పెండెంకారు నాగేశ్వరరావు, లయన్ జల్ద భాస్కర్ ,లయన్ కర్నాటి గోవర్ధన్ , లయన్ కాశీనాథ్ చిలుకూరి, లయన్ నల్లగాసు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# సనాతన ధర్మం,భక్తి భావాన్ని పెంపొందించాలి

నీలగిరి వార్త, సూర్యాపేట:-

శ్రీ సంతోషిమాత దేవాలయం నూతన కమిటీ సనాతన ధర్మం, ప్రజల్లోభక్తి భావాన్ని పెందొందించాలని శ్రీ పుష్పగిరి శంకరాచార్య మహా సంస్థానం అనుబంధ దేవాలయాల ధర్మాధికారి ఏం.ఎల్.ఆర్ గుప్తా తెలిపారు. ఆదివారం శ్రీ పుష్పగిరి శంకరాచార్య మహా సంస్థానం అనుబంధము గా ఉన్న సూర్యాపేట శ్రీ సంతోషిమాత దేవాలయం నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహెూత్సవం ఆదివారం శ్రీ సంతోషిమాత దేవాలయ ఆధ్యాత్మిక గ్రంథాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన నూతన కమిటీ చే ప్రమాణ స్వీకారం చేయించారు. దేవాలయ గౌరవ సలహా దారులుగా సీనియర్ న్యాయవాది జే.శశిధర్, గౌరవ అధ్యక్షులు గా నూక వెంకటేశం గుప్త



అధ్యక్షులుగా బ్రహ్మాండ్ల పల్లి మురళీధర్, ప్రధాన కార్యదర్శి గా పబ్బా ప్రకాశరావు, కోశాధికారి గా కొత్త మల్లికార్జున్, ఉపాధ్యక్షులు గా పాలవరపు రామమూర్తి, తాళ్లపల్లి రామయ్య, కన్వీనర్ గా నరేంద్రుని విద్యాసాగర్ రావు, కో కన్వీనర్ గా బోనగిరి విజయ్ కుమార్, సహాయ కార్యదర్శులుగా యమా వెంకటేశ్వర్లు, గోపారపు రాజు, బ్రాహ్మణుల పల్లి బాలచంద్రుడు, సంయుక్త కార్యదర్శులుగా ఉప్పల రమేష్, బ్రాహ్మాండ్ల పల్లి దేవిదత్తు, దేవరశెట్టి సోమయ్య, మహంకాళి ఉపేందర్ సభ్యులుగా బెలిదే శ్రీనివాస్, బ్రాహ్మణులపల్లి మనోహర్, పుష్పగిరి సేవాదళం సభ్యులుగా రత్నమాల, బి.సంతోష్, బజ్జూరి శ్రీనివాస్, చింత వెంకన్న, ముదిరెడ్డి లింగారెడ్డి , చేపూరి సంతోష్ రామ్ కుమార్, దేవరశెట్టి శ్రీకాంత్ లు ప్రమాణ స్వీకారం చేశారు.

# సామినేని హంతకుల తేల్చేవరకూ ఉద్యమిస్తాం

**19న కాంగ్రెస్, బీజేపేతర పక్షాలతో రౌండ్ టేబుల్ సమావేశం**
**పోలీసు కార్యాలయాల ముట్టడికి కార్యాచరణ**
**డిప్యూటీ సీఎం భట్టీ ఒత్తిడి మేరకే విచారణలో జాప్యంసీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని**

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి

నవంబర్ 16:

సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు, రైతు సంఘం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ అధ్యక్ష, కార్యదర్శి, చింతకాని మండలం పాతర్లపాడుకు మాజీ సర్పంచ్ సామినేని రామారావు హత్య జరిగి నేటికీ 17 రోజులు అవుతున్నా దోషులను తేల్చటంలో పోలీసుశాఖ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఉద్యమ కార్యాచరణ చేపడుతామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్రావు తెలిపారు. 19వ తేదీన కాంగ్రెస్, బీజేపీతర అఖిలపక్షాలతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. దీనికి ప్రజాస్వామ్య, ప్రజాతంత్రవాదులతో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమస్యను ఇలా వదిలే ప్రసక్తే లేదని, నేరస్తులను అరెస్టు చేసే వరకూ ఉద్యమిస్తామని హెచ్చరించారు. అధికార పార్టీ ఒత్తిడి, ముఖ్యంగా మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఒత్తిడి మేరకే విచారణలో జాప్యం జరుగుతోందని ఆరోపించారు. ఖమ్మంలోని సుందరయ్య భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోతినేని మాట్లాడారు. సామినేని హత్య కేసు విచారణ పక్కదోవ పట్టేలా సాగుతోందన్నారు. అధికార పార్టీ ఒత్తిడికి తలగ్గి ఎంక్వైరీని ఇలాగే జాప్యం చేస్తే ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. అఖిలపక్షాలు, ప్రజాస్వామ్య వాదులతో కలిసి పోలీస్ స్టేషన్లను ముట్టడిస్తామని ప్రకటించారు.

**కనిపించే నేరస్తులను వదిలి కానరాని వారికోసం అన్వేషణ**

సామినేని కేసు విషయంలో పోలీసు విచారణ కనిపించే నేరస్తులను వదిలి కానరాని వారికోసం అన్వేషణలా సాగుతోందని పోతినేని అన్నారు. హత్య జరిగిన రోజే నేరస్తులు ఫలానా వాళ్లని రామారావు సతీమణి స్వరాజ్యం ఫిర్యాదు చేశారని తెలిపారు. గ్రామానికి చెందిన ఐదుగురు ఈ హత్యా నిందితుల్లో ఉన్నారని ఆమె పిటిషన్ ఇచ్చినా పోలీసులు దానిని పూర్తిగా పక్కన పెట్టేసి.. రామారావుకు కుటుంబ సమస్యలు ఏమున్నాయి? ఆయనకు పార్టీలో అంతర్గత సమస్యలు ఏమైనా ఉన్నాయా? ఆర్థిక సమస్యలు ఏమున్నాయి?.... రామారావు కుమారులు, కుమార్తె, మనవళ్లు, మనవరాళ్లు వాళ్ల చదువుకున్న కాలేజీలు, ఆ కళాశాలల్లో వారికి శత్రువులు ఎవరున్నారు? అని పోలీసులు విచారిస్తుండటం హాస్యాస్పదంగా ఉందన్నారు. నేరస్తులు ఫలానా వాళ్లూ అంటే వాళ్లను విచారించకపోగా, హత్య జరిగిన రోజు ఆ గ్రామ, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ప్రెస్మీట్లు పెట్టి ఏ తప్పుడు ఆరోపణలైతే చేశారో ఆ ప్రచారాలకు అనుగుణంగా పోలీసు విచారణ సాగుతోందన్నారు. ఇలా ఎన్ని రోజులు పోలీసు విచారణ సాగించినా




దోషులు తేలే పరిస్థితి లేదన్నారు. ఇదీ రాజకీయ హత్య అంటే పోలీసు కమిషనర్ ఏమాత్రం సహించలేని పరిస్థితి కనిపిస్తోందన్నారు. జిల్లా అత్యున్నతమైన పోలీసు అధికారే ఇలా ఉన్నారంటే ఏ మేరకు అధికార పార్టీ ఒత్తిడి పనిచేస్తుందో అర్థం చేసుకోవాలన్నారు. ఈ హత్య వెనుక పొలిటికల్ బ్యాక్ గ్రౌండ్ ఉందని ఎవరంటే... వారిపైనే పోలీసు కేసులు నమోదు చేస్తామని సీపీ హెచ్చరించటం సరైన పద్ధతి కాదన్నారు. ఈ రూపంలో విచారణ కొనసాగితే సభ్యసమాజం, ప్రజాస్వామ్యం ఏమవుతుందని ప్రశ్నించారు. తాము చేసిన నేరాన్ని తప్పించుకోవటం కోసం చేసే ప్రచారాన్ని నమ్మి విచారణ సాగిస్తే దోషులను ఎప్పటికీ పట్టుకోలేదని తాము సీపీకి సూచించినట్లు తెలిపారు. ఇప్పటికీ విచారించే పద్ధతిలో మార్పు రాలేదన్నారు. తాము పాతర్లపాడు గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా పెడదామని భావించే వ్యక్తిని, తమ పార్టీ పూర్తికాలం కార్యకర్తను, తమ పార్టీకి చెందిన రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేశు విచారణకు రమ్మని మధిర సీఐ ఫోన్ చేయటాన్ని బట్టి విచారణ ఎంత పక్కదోవ పట్టేలా వెళ్తుందో అర్థం చేసుకోవచ్చని విశ్లేషించారు.

**నేరస్తుల అరెస్ట్ చేసేదాకా ఉద్యమం**

ఈ సమస్యను ఇలా వదలకుండా నేరస్తులను అరెస్ట్ చేసే దాకా ఉద్యమించాలని నిర్ణయించుకున్నామని సుదర్శన్రావు అన్నారు. దీనిలో భాగంగానే 19న రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని, ఆందోళనలు, పోలీసు కార్యాలయాల ముట్టడి వంటి కార్యక్రమాలు కొనసాగుతాయని వివరించారు. అజాతశత్రువు, మచ్చలేని మనిషి రామారావు హత్యపై సమాజమంతా స్పందించాలన్నారు. ఈ హత్యాకాండను నిరసిస్తూ అఖిలపక్షాల ఆధ్వర్యంలో చేపట్టే ఆందోళనలను విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేశ్, కళ్యాణం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్, రాష్ట్ర సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# మంత్రి వాకాటి శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసిన

**టి పి సి సి ప్రధాన కార్యదర్శి పీవీ శ్రీనివాసరావు.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి హనుమకొండకు వచ్చిన సందర్భంగా, రోడ్లు భవనాల గెస్ట్ హౌస్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇ.వి. శ్రీనివాస్ రావు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రిటీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇ.వి. శ్రీనివాస్ రావు ను శాలువాతో సత్కరించారు.

# టెక్స్ టైల్ ఇంజనీరింగ్ కాలేజ్ ఏర్పాటు చేయాలి

**అఖిలభారత పద్మశాలి సంఘం పూర్వ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర ఖాది, చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



వరంగల్ జిల్లాలో టెక్స్టైల్ డిజైనర్ ఇంజనీరింగ్ కాలేజ్ ఏర్పాటు చేయాలని అఖిల భారత పద్మశాలి సంఘం పూర్వ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం అన్నారు. ఆదివారం ఖిలా వరంగల్ వాకింగ్ మైదానంలో జరిగిన పద్మశాలీల కార్తీక వనభోజనాల సందర్భంగా ఈగ మల్లేశం మాట్లాడుతూ టెక్స్టైల్ డిజైనర్ ఇంజనీరింగ్ కాలేజీ. కేవలం గుజరాత్ రాష్ట్రంలో ఉందని, వరంగల్ జిల్లాలో టెక్స్టైల్ డిజైనర్ ఇంజనీరింగ్ కాలేజీ నెలకొల్పడం వల్ల ఈ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి అన్నారు. వనభోజనాల వలన పద్మశాలీలలో స్నేహభావం పెరగడంతో పాటు సమస్యలు తెలుస్తాయన్నారు. పద్మశాలీల సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు గతంలో అనేకసార్లు విన్నమించిన పరిష్కారం కాలేదన్నారు. వరంగల్ జిల్లాలోని కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో చదువుకున్న పద్మశాలి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. పద్మశాలీలలో వలసలు ఆగలేదని, ఇప్పటికీ అనేకమంది భీమండి, సూరత్, గుజరాత్ లాంటి ప్రాంతాలకు వలస వెళ్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సాధించి వలస కార్మికులను స్వరాష్ట్రం తీసుకువచ్చి ఉపాధి కల్పించాలన్నారు. పద్మశాలీలతో పాటు ఇతర కులస్తులు కార్తీక మాస వనభోజనాలకు రావడం సంతోషంగా ఉందన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలను నేటి తరానికి చెప్పవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పద్మశాలీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కలుస్తామన్నారు.

# విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను వెలికితీయడానికి

**క్రీడా పాఠశాలల ఏర్పాటు**
**రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య,డెయిరీ అభివృద్ధి, క్రీడలు, యువజన, మత్స్యశాఖ వాకిటి శ్రీహరి.**
**హన్మకొండ లోని జే ఎన్ ఎస్ లో స్పోర్ట్స్ పాఠశాలను ప్రారంభించిన మంత్రి.టోక్యో లో డెఫ్ లింపిక్స్ 2025 లో షూటింగ్ లో గోల్డ్ మెడల్ సాధించిన ధనుష్ శ్రీకాంత్ కు రూ.కోటి 20 లక్షల నజరానా ప్రకటన.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను వెలికితీయడానికి క్రీడా పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య,డెయిరీ అభివృద్ధి, క్రీడలు, యువజన, మత్స్యశాఖ మంత్రి వర్యులు వాకిటి శ్రీహరి తెలిపారు.ఆదివారం హనుమకొండ ~లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో తెలంగాణ క్రీడ ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ క్రీడా పాఠశాలను ముఖ్య అతిథిగా హాజరైఆదివారం హనుమకొండ జిల్లా కేంద్రంలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం లో తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ ను వరంగల్ (పశ్చిమ)శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఛైర్మెన్ సిరిసిల్ల రాజయ్య, మేయర్ గుండు సుధారాణి,ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాగరాజు, సాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, సాట్స్ ఎం.డి సోనీ బాలా దేవి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, కార్పొరేషన్ చైర్మన్లు బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మెట్టు సాయి కుమార్, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడా పాఠశాలలో క్రీడ పరికరాలతో పాటు, అక్కడ కల్పించిన సదుపాయాలను మంత్రి, ఎమ్మెల్యేలు పరిశీలించారు. టోక్యో లో డెఫ్ లింపిక్స్ 2025 లో షూటింగ్ లో గోల్డ్ మెడల్ సాధించిన ధనుష్ శ్రీకాంత్ కు స్పోర్ట్స్ పాలసిలో భాగంగా రూ.కోటి 20 లక్షల నజరానా ప్రకటించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మూడు జిల్లాల్లో స్పోర్ట్స్ పాఠశాలలు ఉన్నాయని, ఇందులో హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్ తర్వాత నాలుగో క్రీడా పాఠశాలను హనుమకొండలో ఈరోజు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. 132 కోట్ల రూపాయల వ్యయంతో త్వరలో శాశ్వతంగా క్రీడా పాఠశాలను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రభుత్వ ఏర్పాటు అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో క్రీడలకు ఇతోధిక ప్రాధాన్యత ఇస్తోందని, క్రీడల్లో రాణించాలంటే క్రమ శిక్షణ అత్యవసరమని,ఎన్నుకున్న క్రీడల మీదే శ్వాస, ధ్యాస ఉండాలని అప్పుడే విద్యార్థులు క్రీడల్లో ఉన్నతంగా రాణించగలుగుతారని, ప్రపంచం మొత్తం ఇటు వైపు చూడాలంటే విద్యార్థిని విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యం పెంచుకోవాల్సిన అవసరం ఉందని. క్రీడల పై పూర్తి స్తాయిలో దృష్టి సారించకపోతే క్రీడల్లో రాణించలేరని అన్నారు. విస్తీర్ణం లో తెలంగాణ రాష్ట్రం కంటే చిన్న దేశమైన దక్షిణ కొరియా ఇటీవల జరిగిన ఒలంపిక్స్ లో 36 స్వర్ణ పథకాలు సాధించాయని, మనం ఒలంపిక్స్ లో బంగారు పతకం సాధించలేదని మనం ఎందుకు పతకాలు సాధించలేక పోతున్నామో విద్యార్థులు ఆలోచించాల్సిన అవసరం ఉందని అన్నారు. క్రీడా పాఠశాలలో ప్రవేశాలు పొందిన విద్యార్థులు ఇతర వ్యాపకాలపై దృష్టి సారించకుండా కేవలం క్రీడల పైనే ఆసక్తి కనబరచాలన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన వారికి ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్లను పెంచే యోచన చేస్తామని తెలిపారు. క్రీడల్లో పైరవీలకు ఆస్కారం లేదని స్పష్టం చేసిన మంత్రి ,స్పోర్ట్స్ అథారిటీ లీగ్ తెలంగాణ 2025-26 విద్యా సంవత్సరం కోసం 80 మంది బాల బాలికలతో హన్మకొండ లో స్పోర్ట్స్ స్కూల్ ను ప్రారంభి%శీ%చడానికి అనుమతులు మంజూరు చేశామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో క్రీడాకారులను జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనేలా ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చిందని, దీంతో గ్రామీణ స్థాయి క్రీడాకారులలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనేలా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. చిన్న వయసు నుంచే ప్రతిభావంతులను గుర్తించి వారికి శిక్షణ,పోషణ, శారీరకంగా దృఢంగా ఉండేలా తీర్చి దిద్దడం జరుగుతుందని, క్రీడా పాలసీ ద్వారా ప్రతి జిల్లాలో ఆధునిక స్టేడియాలను, శిక్షణా కేంద్రాలు, క్రీడా పరికరాలను ఏర్పాటు చేస్తున్నామని అదేవిధంగా క్రీడారంగంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలను పెంచుతున్నామని స్పష్టం చేసిన మంత్రి, తెలంగాణ రాష్ట్రం స్పోర్ట్స్ హబ్ ఆఫ్ ఇండియా గా ఎదగడమే స్పోర్ట్స్ పాలసీ ప్రధాన లక్ష్యమని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారిగా యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీని స్థాపిస్తుందని ఈ యూనివర్సిటీలో ఫిజికల్ ఎడ్యుకేషన్ స్పోర్ట్స్ మేనేజ్మెంట్ వంటి రంగాల్లో విద్యను అందించడం జరుగుతుందని ,"గురు వందనం" కింద తెలంగాణ క్రీడా విభాగం కోచ్ ల కోసం మొదటిసారిగా ప్రత్యేక



సంక్షేమ పథకం ప్రారంభించిందని, ఈ పథకం ద్వారా కోచ్ లకు రూ.15 లక్షల వరకు ప్రమాద బీమా వర్తిస్తుందని, ఇందులో ఆసుపత్రి చికిత్స, పరీక్షలు, మందులు,చికిత్స తర్వాత అవసరమైన సేవలు ఉంటాయని తెలియజేశారు. రాష్ట్రం లోని అన్ని స్టేడియాల్లో వేసవి శిక్షణ శిబిరాలు, శిక్షణ కార్యక్రమాల కోసం ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మొదటిసారిగా షేపింగ్ యంగ్ ఇండియా- 2025 పేరుతో సమ్మర్ కోచింగ్ క్యాంపులు నిర్వహించామని తెలిపారు. గ్రామీణ స్థాయి క్రీడలను ప్రోత్సహించడం కోసం సీఎం కప్- 2024 ను నిర్వహించామని, మొదటిసారిగా పారా గేమ్స్ ను కూడా ఈ టోర్నమెంట్లో చేర్చడం జరిగిందని మంత్రి తెలియజేసిన మంత్రి విద్యార్థిని విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు, కిట్ లను పంపిణీ చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ క్రీడా పాఠశాలను ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన విద్యార్థులు సద్వినియోగం చేసుకొని జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు.వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేల సమష్టి కృషితోనే హనుమకొండలో క్రీడా పాఠశాల ఏర్పాటు సాధ్యమైందన్నారు. క్రీడా పాఠశాలను మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. స్టేడియంలో పలు అభివృద్ధి పనుల కొరకు నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరారు.ఈ సమావేశంలో స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాకు క్రీడలలో ఘనమైన చరిత్ర ఉందని అన్నారు. క్రీడా రంగంలో ఎంతో చరిత్ర కలిగిన ఉమ్మడి వరంగల్ జిల్లాలో క్రీడా పాఠశాల క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేయాలని ఉమ్మడి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేమంతా కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరగా క్రీడా పాఠశాల ఏర్పాటుకు అంగీకరించారని పేర్కొన్నారు. అన్ని వసతులతో శాశ్వత స్పోర్ట్స్ స్కూల్ నిర్మాణానికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరారు. హనుమకొండ జేఎన్ఎస్ లో ఏర్పాటు చేసిన క్రీడా పాఠశాలను స్పోర్ట్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గా ఏర్పాటు చేయాలన్నారు. మత్తు పదార్థాలను నిర్మూలించాలంటే యువతను క్రీడల వైపు మళ్ళించాలని పేర్కొన్నారు.వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు మాట్లాడుతూలి విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని అన్నారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక ధృఢత్వంతోపాటు మానసిక వికాసం పెంపొందుతాయన్నారు. విద్యార్థులు, యువత మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని అన్నారు. క్రీడల్లో రాణించి మంచి పేరును సాధించాలన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో స్టేడియం మంజూరు చేయాలని మంత్రిని కోరారు.సాట్స్ వైస్ చైర్మెన్ ఎం డి మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడలను అభివృద్ధి చేయడానికి స్పోర్ట్స్ పాలసీని తీసుకువచ్చిందని విద్యార్థిని విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించి పతాకాలు సాధించి రాష్ట్రానికి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్ స్నేహ సబరీష్ మాట్లాడుతూ క్రీడల పాఠశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని తమలో దాగి ఉన్న కిడా నైపుణ్యాలను సామర్థ్యాలను వెలికితీయాలన్నారు. శాసనసభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారం వల్ల మంత్రి తెలంగాణ క్రీడా పాఠశాలను మంజూరు చేశారని, నేడు జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ప్రారంభించుకొని నిర్వహిస్తున్నామని, శాశ్వతంగా క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేయుటకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జీ డబ్ల్యూ ఎం సి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ మామిండ్ల రాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, డి వై ఎస్ ఓ అశోక్ కుమార్ క్రీడా సంఘాల ప్రతినిధులు అధికారులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11వ వార్షికోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

21వ తేది నవ బర్ న తెలంగాణ ముధిరాజ్ మహాసభ 11వ వార్షికోత్సవ వేడుకల ప్రపంచ మత్యకారులు ధీనోత్సవాన్ని పునస్కరించుకోని పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం 27 డివిజన్ పెద్దమ్మ గుడి దగ్గర జరిగిన ఈ కార్యక్రమము లో పోల్గొన్నా వరంగల్ ముధిరాజ్ జిల్లా అద్యక్షులు బయ్యా స్వామి ముధిరాజ్, 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల.అనిల్ కుమార్ ముధిరాజ్, చింతాకుల సునీల్ , పెద్దమ్మ గుడి అద్యక్షులు యట. సత్యనారాయణ,ఇప్పా.ఆది నారాయణ, సిరబోయిన మహేష్, బల్సుకూరి గోపి,సిరబోయిన యాదగిరి, కురాకుల రవీందర్, నర్రా రాజేష్,వన్నాల వేణు,బండి సుధాకర్, నర్రా అశోక్ ,మహిళా సోదరి మనులు లక్క ధనలక్ష్మి,అరుణ,వాణి, తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి వాకటి శ్రీహరికి పూలమొక్క అందజేసి శాలువాతో సత్కరించి

**ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే నాగరాజు.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హన్మకొండ జిల్లా జె ఎన్ ఎస్ స్టేడియం స్పోర్ట్స్ స్కూల్ ప్రారంభానికి విచ్చేస్తున్న తెలంగాణ రాష్ట్ర మత్య, క్రీడా యువజన సర్వీసులు, పశుసంవర్ధక పాడి పరిశ్రమాభివృద్ధి శాఖల మంత్రి వాకటి శ్రీహరి ని మడికొండ జంక్షన్ నందు పూలమొక్క అందజేసి శాలువాతో సత్కరించి పార్టీ శ్రేణులతో కలిసి ఘన స్వాగతం పలికిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు మంత్రి ని స్వాగతం పలికారు.



# 43వ డివిజన్ పరిధిలో నీ వెంకటేశ్వర స్వామి కాలనీ లో

పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయం నిర్మాణానికి భూమి పూజ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఆదివారం 43 వ డివిజన్ శ్రీ వెంకటేశ్వర కాలనీలో పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయమునకు భూమి పూజ శంకుస్థాపన శ్రీ పోలోజు భాస్కరాచారి మంత్రోత్సవాలతో పూజలు నిర్వహించినారు.అనంతరం సత్యం కంప్యూటర్స్ చైర్మన్ గంట రవికుమార్ బండి ప్రవీణ్ స్థల దాత సహకారంతో కాలనీల అధ్యక్షుడు రవీందర్ సూచనల మేరకు కాలనీల గౌరవ అధ్యక్షులు రామానుజ జగదీశ్వర స్వామి శ్రీ వెంకటేశ్వర కాలనీ అధ్యక్షుడు నాగ బండి శ్రీనివాస్ గుప్తా తో పాటు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు రంగరాజు రవి, కొండ బత్తుల అశోక్, సాంబయ్య, తేజవత్ దేవ్,రమేష్,రూబెన్,హరిప్రసాద్,వడిచర్ల ప్రసాద్,కవిత, శ్రీనివాస్, బోరిగం కుమార్ జూలపల్లి ప్రహ్లదరావు, పత్తిపాక రవికుమార్ కాలనీవాసులు టీచర్స్ కాలనీ అధ్యక్షులు అనిల్ కుమార్ గణేష్ నగర్ కాలనీ అధ్యక్షులు మిరియాల శ్రీనివాస్ వినాయక నగర్ కాలనీ అధ్యక్షులు సుభాష్ రావు సత్యసాయి నగర్ కాలనీ వాసులు తరిగల శ్రీధర్ తెలంగాణ కాలనీ అధ్యక్షులు పెద్ది ఎల్లయ్య మాలాద్రి రామాంజనేయ స్వామి శ్రీరామ్ నగర్ కాలనీ నిమ్మల సదానందం అశోక్ కాలనీల వాసులు పాల్గొన్నారు.



# పద్మశాలి కార్తీకమాస వనభోజన మహోత్సవంలో పాల్గొన్న

## రాష్ట్ర మంత్రి కొండా సురేఖ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఆదివారం వరంగల్ జిల్లా ఖిలావరంగల్ లోని చింతల్ గ్రౌండ్ లో జరిగిన పద్మశాలి కార్తీకమాస వనభోజన మహోత్సవానికి అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ , మేయర్ గుండు సుధారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖకి వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కార్యక్రమ నిర్వాహకులు, ప్రజలు మంత్రిని సాదరంగా ఆహ్వానించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం మంత్రి సురేఖ గారిని నిర్వాహకులు శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందించారు.ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, పూర్వీకులు మన ప్రయోజనాలను కోరి అనేక ఆచారాలను, సంప్రదాయాలను ఏర్పరిచారని, సామూహిక జీవన విధానాన్ని అలవాటు చేసే వన భోజన కార్యక్రమం అలాంటిదేనని అన్నారు. వన భోజనాలకు వచ్చిన వారికి పేరుపేరునా మంత్రి సురేఖ శుభాకాంక్షలు తెలిపారు. ఆ రోజుల్లో ప్రజలు ఆధ్యాత్మిక, సామాజిక ప్రయోజనాలను ఆశించి వన భోజనాలు జరుపుకునేవారని అన్నారు. కానీ కాల క్రమంలో కులాల వారీగా వన భోజనాలు జరుపుకునే ఆచారం వచ్చిందని తెలిపారు. ఒకరి కోసం అందరూ, అందరి కోసం ఒకరూ సహకరించుకుంటూ పోతే ప్రజల మధ్య సహృద్భావ సంబంధాలు పెంపొంది వసుధైక కుటుంబంగా వర్ధిల్లుతాతమనీ, సత్సంబంధాలు పెరిగి ఉన్నతంగా ఎదగడానికి తోడ్పడుతుందని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. వన భోజనాలతో ప్రజల మధ్య



సాన్నిహిత్యం పెరిగి, వైవాహిక సంబంధాలతో కుటుంబ బంధాలు మరింత బలపడతాయని మంత్రి అన్నారు. వన భోజనాల తర్వాత కార్తీక దీపోత్సవాన్ని నిర్వహించుకోవడం అభినందనీయమని మంత్రి సురేఖ పేర్కొన్నారు. తనను ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు.

# జాతీయ పత్రికా దినోత్సవ సందర్భంగా

తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో మేఘ వైద్య శిబిరం.

పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ఆదివారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఇన్నర్వెల్ హాల్ లో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య, కంటి, రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్షరమే ఆయుధంగా, సత్యమే సాక్ష్యంగా, నిజాలను నిగ్గు తేల్చి, అన్యాయాలకు అడ్డుకట్టవేసి, అక్రమాలను చక్కదిద్దే సామాజిక రక్షక తంత్రాలు, చైతన్య కారక యంత్రాలు పత్రికలు. పత్రికొక్కటున్న పది వేల సైన్యంబు అన్నట్లుగా నిరంతరం సామాజిక చైతన్యం కోసం పనిచేస్తున్న పత్రికా రంగానికి జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



# జర్నలిజం సమాజానికి మార్గదర్శకంప్రజల విశ్వాసాన్ని పొందిన పత్రికా రంగం

టియుడబ్ల్యూ జే జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా - రవిఖమ్మం ప్రెస్ క్లబ్ లో జాతీయ పత్రికా దినోత్సవం

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 16 :**

ప్రజాస్వామ్య దేశంలో పాత్రికేయ రంగం సమాజానికి మార్గదర్శకం అని, బ్రిటిష్ కాలం నుండి పత్రికా రంగం ప్రజల విశ్వాసాన్ని పొందిందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఆదివారం జాతీయ పత్రిక దినోత్సవ వేడుకలను ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చిర్రా రవి, గుద్దేటి రమేష్ బాబులు మాట్లాడుతూ... అనాదిగా పాత్రికేయ రంగం సమాజానికి మార్గదర్శకంగా ఉండి వారు అందిస్తున్న వార్తలు పత్రిక రూపంలో ప్రజల మన్నులను పొందు తున్నాయని అన్నారు. 1966లో జస్టిస్ జె.ఆర్ ముధోల్కర్ నేతృత్వంలో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) ఏర్పడిందని, అదే ఏడాది నవంబరు 16 నుంచి ఇది పని చేయడం ప్రారంభించిందని, ఏటా ఇదే తేదీన 'జాతీయ పత్రికా దినోత్సవం'గా కొనసాగుతూ వస్తుందని అన్నారు. జర్నలిస్టులు బాధ్యతాయుతంగా తమ విధులు నిర్వహిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారిదిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జర్న లిస్టులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు




యలమందల జగదీష్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధి కారి బిక్కి గోపి, జర్నలిస్ట్ నాయకులు కూరపాటి నరేష్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, ఎస్.డి యాదగిరి, శ్రీధర్, రోజా, ఉల్లోజు రమేష్, పెంటి వెంకటేశ్వర్లు, ఉపేందర్, కొండల్, కెమెరామెన్ శంకర్, శంకర్, పానకాలరావు, జీవన్ రెడ్డి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# కమ్మ వనభోజన కార్యక్రమంలో మంత్రి తుమ్మల

**నీలగిరి వార్త వైరాబీ/**

కార్తీక మాసం అంటే శివ కేశవ లకు ప్రీతికారమైన మానవుడికి మోక్షం కలిగించే మాసం ప్రకటిస్తారు అని కార్తీక మాసం రోజు ఎంతో ఘనంగా పూజా కార్యక్రమా లు జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం లాగానే కార్తీక్ వనమాస భోజనం జరుపుకుంటారు అలాగే ఈ సంవత్సరం కూడా వైరా మండలం కమ్మవారి కళ్యాణ మండపంలో వనభోజన మహోత్సవంలో మంత్రి తుమ్మల నాగేశ్వరావు పాల్గొన్నారు, ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో, సుఖ సంతోషాలతో జీవించాలి. అని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగులు సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ,డిసిసి అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ సహా పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# అభ్యుదయ సాహిత్యంతో సమాజ మార్పు

# కవులు సామాజిక సమస్యలపై స్పందించాలి

## అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవిఎల్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 16:**

సమాజ మార్పుకు, చైతన్యానికి కవులు, కళాకారులు తోడ్పాడాలని అభ్యుదయ సాహిత్యంతో సమాజంలో మార్పు తథ్యమని అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవిఎల్ తెలిపారు. కవులు సామాజిక సమస్యలపై స్పందిస్తూ రచనలు చేయాలని, మారిన పరిస్థితుల్లో అభ్యుదయ సాహిత్య అవసరం పెరుగుతుందన్నారు. అభ్యుదయ రచయితల సమావేశం ఆదివారం స్థాని గిరిప్రసాద్ భవన్లో లెనిన్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కెవిఎల్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలోనూ, సాయుధ తెలంగాణ పోరాట కాలంలోనూ వెలువడికా సాహిత్యం దేశ ప్రజలను జాగృతం చేసింది. పాటలు అనేక ఉద్యమాలకు ప్రేరణగా నిలిచాయి. ముఖ్యంగా ప్రజలను మేల్కొలిపే పాటలు, కథలు, కవితలు, విధి నాటకాలు మరింతగా వెలువడాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ సాయుధ పోరాట కాలంలో బండి యాదగిరి అలపించిన బండెనక బండి కట్టి పదహారు బండ్లు కట్టి ఏ బండ్లో వస్తావు కొడకో నైజాం సర్కారోడా అన్న పాట యావత్ తెలంగాణ ప్రజలన కార్యోన్ముఖులను చేసిందని కెవిఎల్ తెలిపారు. అధునిక యుగంలో డిజిటల్ వ్యవస్థపై నేటి తరం ఆధారపడిన పాటకు ప్రజా సాహిత్యానికి పదును తగ్గలేదు. ప్రజా సాహిత్యం విరివిగా వెలువడితే అందుకా అనుగుణంగా కళారూపాలు పుట్టుకొస్తాయని వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కెవిఎల్ కోరారు. సిపిఐ -శతాబ్ది ఉత్సవ ముగింపు సంబురాలు డిసెంబర్ 26న ఖమ్మంలో జరగనున్న సందర్భంగా అభ్యుదయ రచయితల సంఘం సామాజిక, రాజకీయ, ఆర్థిక అంశాలు నేటి పరిస్థితులపై అభ్యుదయ రచయితల నుండి రచనలను ఆహ్వానిస్తుందని ఆయన




తెలిపారు. చైతన్యగుమ్మంగా వామపక్ష ఉద్యమ పురిటి గడ్డగా పేరొందిన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కవులు, సాహిత్యవేత్తలు సమకాలీన పరిస్థితులపై స్పందించి రచనలు చేయాలని ఆ రచనలను పుస్తక రూపంలో తీసుకొస్తామన్నారు. అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో సెమినార్లు, సదస్సులు నిర్వహిస్తున్నట్లు కెవిఎల్ తెలిపారు. ఈ సమావేశంలో అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లెర్ల వీరస్వామి, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, కవులు రౌతు రవి, కన్నెకంటి వెంకటయ్య, నిధి, కాంతేశ్వరరావు, గోపిశెట్టి వెంకటేశ్వరరావు, ఆంజనేయులు, భారతి, శైలజ తదితరులు పాల్గొనగా శింగు నర్సింహారావు ఆహుతులను వేదికపైకి ఆహ్వానించి లక్ష్యాన్ని వివరించారు.

# ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా 5025 కేసులు పరిస్కారం

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**




వరంగల్ పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా ప్రత్యేక లోక్ అదాలత్ కు విశేష స్పందన లభించిందని, వీటి ద్వారా 5025 కేసులు పరిష్కారమయ్యాయని, సైబర్ క్రైమ్ కేసుల్లో 89 లక్షలకు పైగా రిఫండ్ మొత్తాన్ని బాధితులకు అందజేయాల్సిందిగా కోర్టు ఉత్తర్వులు జారీ వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా రాజీకి అవకాశం ఉండి పరిష్కరించిన మొత్తం కేసుల్లో కేసుల్లో ఎఫ్ఐఆర్ కేసులు -1011, ఈ పెట్టి కేసులు -1281, డ్రంకెన్ అండ్ డ్రైవ్ మరియు, మోటార్ వెహికల్ చట్టం కేసులు-2533, సైబర్ కేసులు -200 పరిష్కరించడం ద్వారా బాధితులకు సంబంధించి వివిధ బ్యాంక్ ఖాతాల్లో నిలుపుదల చేసిన 89,43,506 రూపాయలు బాధితులకు అందజేశాల్సిందిగా కోర్టు ఉత్తర్వులు వెలుబడించిందని తెలిపారు.రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించి కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బంది పోలీస్ కమిషనర్ అభినందించారు. అదేవిధంగా లోక్ అదాలత్ సద్వినియోగం సహకరించిన న్యాయవాదులు కక్షిదారులు, న్యాయ సేవాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పరమహంస పరివ్రాజకులు,అపర రామానుజులు

శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామి వారి మంగళశాసనాలతో ఆదివారం హరిత సర్కిల్ హనంకొండ, వికాస తరంగిణి కార్యాలయంలో కార్యకర్తలు సమావేశం సెంట్రల్ కమిటీ స్పెసిఫైడ్ అథారిటీ శ్రీమాన్ భవానీ ప్రసాద్ , జాయింట్ సెక్రెటరీ శ్రీమాన్ భాస్కర్ రావు ముఖ్య అతిధిగా హాజరైనారు, అధ్యక్షులు బచ్చు. రాధాకృష్ణ అధ్యక్షతన వారు మాట్లాడుతు భగవత్ సేవే భాగవత సేవగా ఉమ్మడి జిల్లాల విటి శాఖ బాధ్యులు విస్తృత స్థాయి ఆలయ సందర్శనలు వాటి రిపోర్ట్ నివేదిక చర్చ, పలు అంశాలు కార్యకర్తలు అభిప్రాయాలు అనుభవాలు చెప్పడం జరిగింధి.భాస్కర్ రావు మాట్లాడు జగదాచార్య స్వామి వారి సంఖల్పం క%శీ%కన బద్దులై కార్యకర్తలు శాఖ సమన్వయ కర్తలు వివిధ ఆలయాలు సందర్శించిన అందరికి కృతజ్ఞతలు స్వామి వారి ఆదేశాలు వరంగల్ జిల్లా నుండే ఒక విప్లవము అని చెప్పారు, ముఖ్య అతిధిగా వచ్చిన శ్రీ భవాని ప్రసాద్ కార్యకర్తలనుదేసించి మాట్లాడుతూ భగవంతుని ప్రేమని పొందడానికి అందరు యోగ్యులే, ఎన్నో కష్టాలు ఓర్చుకొని సమతా మూర్తి నిర్మాణం, అని వర్గాల వారికి సమానత్వం పూర్వం ఎన్నో ఏండ్లక్రితం అపర శ్రీ రామానుజుల వారు మన సమాజములో మార్పులు తేవాలని భగవంతుడికి అందరూ సమానులే అని కులమత బేధం లేదు వైష్ణవ ఆచార్య సంప్రదాయలు ప్రచారం చేయండం, సమతా సందేశాన్ని అంది%శీ%చాలని దేవుడి గొప్పతనాన్ని తెలపాలి అని, దైవ సంబంధిత జ్ఞానం సరిగ్గా సమాజములో లేదు ఈ మాట బి ఆర్ అంబేద్కర్ కూడా అన్నారు, సామాన్య ప్రజలకి ఆధ్యాత్మిక సదస్సులతో సంకీర్తనా మండలి వారితి ప్రజల్లో చైతన్యం తేవాలని దార్మిక సేవలు సమాజములో వికసింప చేయాలని, ఆచరణ చేయి చడం యువ వికాస



బాధ్యులు శిక్షణతో మంచి హృదయంతో వెల్లి మార్పు ప్రజల్లో తేవాలి, కలిసి కార్యక్రమం చేయడం ఒక ప్రసిద్దత మనది అనే భావన, ఇది మన స్వంత పని అని దీక్షతో క్రీయాశీలకంగా మానవ సంబంధాలు సక్రమంగా నిర్వహించాలని భగవంతుని వైభవాన్ని చాటాళి అని మీరు నేను బేధం వద్దు, అందరము భగవంతుని దాసులమే అని రాబోయే రోజుల్లో యువత పాత్ర కీలకం అని నవ సమాజములో సమతా స్ఫూర్తి ప్రవాహం ఉండాలని చెప్పారు, ఇట్టి సమావేశం లో వికాస తరంగిణి కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు గూడెప్పాడు, ఆత్మకూరు, నర్సంపేట, తిరుమలాయపల్లి, సన్నూరు, తొర్రూరు, పాలకుర్తి, వల్మిడి, ములుగు తదితర వికాస తరంగిణి కార్యవర్గ సభ్యులందరూ వారి వారి అనుభవాలు చెప్పారు, కార్యక్రమం లో నర్సంపేట అధ్యక్షులు ఎంవీ. కృష్ణా రావు, కార్యదర్శి రంగనాధ స్వామి, సభ్యులు శ్రీధర్, సట్ల. వీరయ్య, సత్యం, రాము తదితరులు మహిళలు సభ్యులు పాల్గొని కార్యక్రమం సుసంపన్నం చేశారు.

# విజయ డెయిరీని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి

**రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి.విజయ డెయిరీ ని సందర్శించిన రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, కలెక్టర్ స్నేహ శబరీష్, పాల్గొన్నారు.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండలోని విజయ డెయిరీని మరింత అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఆదివారం హనుమకొండ అలంకార్ జంక్షన్ సమీపంలోని విజయ డెయిరీని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్. నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, తదితరులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా విజయ డెయిరీ లో ప్రస్తుతం వినియోగిస్తున్న మిషనరీని మంత్రి పరిశీలించారు. మిషనరీ గురించి వివరాలను అధికారులు మంత్రి కి వివరించారు. డెయిరీలోని ల్యాబోరేటరీ, కోల్డ్ రూమ్, మిల్క్ ప్యాకింగ్ విభాగం, ప్రాసెసింగ్ యూనిట్, తదితర విభాగాలను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా డెయిరీని 1969లో ప్రారంభించారని, 15వేల లీటర్ల సామర్థ్యంతో డెయిరీ నడుస్తుందని, డెయిరీ ని ఆధునిక టెక్నాలజీతో ఒక లక్ష సామర్థ్యంతో అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యేలు, అధికా రులు మంత్రిని కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ ప్రథమ ప్రాధాన్యం కింద డెయిరీని అభివృద్ధి చేసేందుకు త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తామని పేర్కొన్నారు. దీనికి సంబంధించి డెయిరీ అభివృద్ధి విషయమై సమగ్ర



ప్రాజెక్ట్ నివేదిక డిపిఆర్ సమర్పించాలని కలెక్టర్ను సూచించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన పాల ఉత్పత్తిదారుల సమాఖ్య ప్రతినిధులతో మంత్రి వాకిటి శ్రీహరి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, విజయ డెయిరీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రవణ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.విజయ డెయిరీ ఔట్ లెట్ ను ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో విజయ డెయిరీ ఔట్ లెట్ ను రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రి వాకిటి శ్రీహరి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. విజయ్ డైరీ ఉత్పత్తుల పరిశీలించి, ఉత్పత్తులను మంత్రి కొనుగోలు చేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 45వ డివిజన్ పరిధిలోని కుమ్మరిగూడెం గ్రామ నివాసి మొట్ల శిరీష కిషన్ దంపతులు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రభుత్వంనుంచి కేటాయించిన ?5 లక్షల ఆర్థికసహాయంతో గృహ నిర్మాణాన్ని పూర్తిచేసుకున్నారు. కొత్త గృహానికి నేడు నిర్వహించిన గృహప్రవేశ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కే.ఆర్. నాగరాజు పాల్గొని రిబ్బన్ కట్ చేసి గృహాన్ని ప్రారంభించారు అనంతరం ఎమ్మెల్యే నాగరాజు కుటుంబ సభ్యులకు వస్త్రాలు అందించి ఆశీర్వదించారు. గ్రామ ప్రజలతో మాట్లాడిన ఆయన, పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ప్రయోజనాలు ఇలాంటి కుటుంబాలకు చేరడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు .తదనంతరం గ్రామంలో ఎస్సీ కాలనీలలో పర్యటించి అంతర్గత రోడ్లు డ్రైనేజీ సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో పథకాలు అమలు చేస్తోంది. ముఖ్యంగా గృహరహితులకు ఇళ్లు కల్పించేందుకు భారీగా నిధులు కేటాయించడం ద్వారా వేలాది కుటుంబాలకి సొంతిల్లు కలనే నిజం అవుతోంది. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణంలో నాణ్యతతో పాటు వేగవంతంగా పనులు పూర్తి చేసేలా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు కృషి చేయాలి. లబ్ధిదారులు కూడా ప్రభుత్వం అందించిన సాయం సద్వినియోగం



చేసుకొని అభివృద్ధి దిశగా ముందుకు సాగాలి, అన్నారు.అలాగే గ్రామాభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణకు సమగ్ర ప్రణాళికతో పనిచేస్తామని, ప్రతి ఇంటి సమస్యను గుర్తించి పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. గృహ ప్రవేశం చేసిన శిరీష%-కిషన్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

**పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించే విధంగా ఎవరూ ప్రవర్తించకూడదు. టీఎస్ జేయు ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయం. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి. టి.ఎస్.జే.యు ఆధ్వర్యంలో ఉచిత వైద్య, నేత్ర పరీక్ష రక్తదాన శిబిరం ఏర్పాటు.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, జర్నలిస్టుల స్వేచ్ఛకు భంగం కలిగించే విధంగా ఎవరూ ప్రవర్తించకూడదని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి తెలిపారు. ఆదివారం నగరంలోని 22వ డివిజన్ పరిధి వాసవి కాలనీలో గల ఇన్నర్ వీల్ క్లబ్ లో తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో జాతీయ పత్రిక దినోత్సవాన్ని (నేషనల్ ప్రెస్ డే) ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య, నేత్ర పరీక్ష మరియు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి విచ్చేసి రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ టి.ఎస్.జే.యు వరంగల్ జిల్లా బాధ్యులకు అభినందనలు తెలియజేశారు. అలాగే ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా స్వేచ్ఛకు, పరిధికి భంగం కలిగించేలా ఎవరూ కూడా ప్రవర్తించకూడదని అన్నారు. అలాగే సమాజంలో నెలకొన్న సమస్యలను వెలికి తీసి సమాజాభివృద్ధికి ప్రతి జర్నలిస్టు కృషి చేయాలని కోరారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తున్న జర్నలిస్టు వృత్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. వృత్తి బాధ్యతతో పాటు సామాజిక బాధ్యతగా టీఎస్ జేయు ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అంటూ జర్నలిస్టులందరికీ నేషనల్ ప్రెస్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. టీఎస్ జేయు వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కందికొండ మోహన్, ఆవునూరి కుమారస్వామి మాట్లాడుతూ టీఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షులు నారగొని పురుషోత్తం, రాష్ట్ర కార్యదర్శి అనిల్ ఆదేశాల మేరకు



ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో టీఎస్ జేయు అన్నివేళలా ముందుంటుందని, పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగిస్తూ జర్నలిస్టులపై జరుగుతున్న దాడులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. జర్నలిస్టుల రక్షణ, సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్లకు అతీతంగా విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జర్నలిస్టులందరికీ టీఎస్ జేయు పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ం సీనియర్ జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజెపి జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్, స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, మట్వాడ ఇన్స్పెక్టర్ కరుణాకర్ రావు, ఇంతేజార్ గంజ్ ఇన్స్పెక్టర్ షుకూర్, ఏజే మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ రమేశ్, ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కోడిమాల శ్రీనివాసరావు, వరంగల్ మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు గజ్జె గోవర్ధన్, టీఎస్ జె యు రాష్ట్ర నాయకులు నాగరాజు,నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనాథ్, గంగరాజు, కృష్ణ, కోశాధికారి సత్యం, కార్యవర్గ సభ్యులు శ్రీహరి, సురేష్, రాజు, అశోక్, అవినాష్, డా.దయాకర్ వైద్య బృందం, ఎంజీఎం బ్లడ్ బ్యాంకు సిబ్బంది, శరత్ ఐ హాస్పిటల్ సిబ్బంది జర్నలిస్టులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

కరీంనగర్ ప్రతినిధి (సతీష్ )నీలగిరి వార్త

యువ నాయకుడు కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి 44వ జన్మదినం సందర్భంగా చొప్పదండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు చొప్పదండి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజనపురం చందు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ కలిసి కేక్ కట్టింగ్ చేయించి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు



# ట్రాలీ ఆటో కార్మికుడు మహేందర్ కుటుంబానికి అండగా యూనియన్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజ్ పల్లి గ్రామానికి చెందిన ట్రాలీ ఆటో కార్మికుడు వనపర్తి మహేందర్ అకాల మరణం తను కుటుంబంలో విషాద ఛాయాలు నెలకొల్పింది శ్రీరాజరాజేశ్వర ట్రాలీ ఆటో యూనియన్ లో ఒక సభ్యుడిగా గత కొన్ని సంవత్సరాలుగా ట్రాలీ ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు అతని కుటుంబానికి యూనియన్ అండగా నిలిచింది 50 కిలోల బియ్యం 3116/- రూపాయలు లు అతని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కోన దుర్గయ్య ఉపాధ్యక్షులు తోట కనకయ్య. క్యాషియర్ చిదురాల లక్ష్మణ్ తనయుడు విక్రమ్. రైటర్ జక్కుల మహేష్. మాజీ రైటర్ గసికంటి అశోక్. ట్రాలీ యూనియన్ సభ్యులువేల్పుల దుర్గయ్య. మహేందర్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు.




# రేపు హనుమకొండలో సర్దార్ ఏ150 ఐక్యత పాదయాత్ర

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కేంద్ర ప్రభుత్వం, యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మై భారత్ వరంగల్ ద్వారా మరియు ఎన్ఎస్ఎస్, ఎన్సిసి వంటి సంస్థల అనుసంధానంతో హనుమకొండ జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో నిర్వహించనుంది.ఈ సర్దార్ ఏ150 ఐక్యత పాదయాత్ర మంగళవారం 18- 11- 2025 నాడు ఉదయం సరిగ్గా 9:30 గంటలకు హనుమకొండ లోని కాకతీయ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ హనుమకొండ బస్టాండ్ ఎదురుగా వద్ద ప్రారంభ కార్యక్రమం నిర్వహించుకుని అక్కడనుండి పోలీస్ హెడ్ క్వార్టర్స్ వైపుగా ఈ పాదయాత్ర కొనసాగుతుంది. యువతలో దేశభక్తిని, మాదకద్రవ్యాల నుండి విముక్తి కొరకు, ప్రజల్లో ఐక్యతను పెంపొందించేందుకు ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నందున హనుమకొండ జిల్లా యువత, విద్యార్థులు, వాలంటీర్లు మరియు యావత్ ప్రజలందరూ కూడా పెద్ద ఎత్తున పాల్గొనాలని గౌరవ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఐఏఎస్ సంబంధిత పోస్టర్ను ఆవిష్కరిస్తూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ప్రారంభించుటకు జిల్లాలోని ప్రముఖులు ప్రభుత్వ అధికారులు విచ్చేయనున్నారు.




# కార్తీక మాస మహా రుద్ర యాగం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**మహా రుద్ర యాగ మహొత్సవ ఏర్పాట్లను పరిశీలించిన. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలోని శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం నందు నవంబర్ 17వ తారీకు సోమవారం రేపు నిర్వహించనున్న మహా రుద్ర యాగ ఏర్పాట్లను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు, నిర్వాహకులు, సేవా సంస్థల ప్రతినిధులతో ఏర్పాట్లపై సమీక్షించారు. అనంతరం యాగ శాల, భక్తుల వసతి, పార్కింగ్, తాగునీటి, ఫైర్ సేఫ్టీ,అన్నదానం,వంటి సదుపాయాలను సక్రమంగా ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అంతకుముందు బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.కావున భక్తులు అధిక సంఖ్యలో ఈ మహారుద్రయాగ మహొత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.



# ప్రజల కలలను సాకారం చేసిన ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లతో ప్రతి కుటుంబంలో సంతోషం

**అంగరంగ వైభవంగా ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం**

**ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసిన విప్**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గం కథలాపూర్ మండలం పోతారం గ్రామానికి చెందిన పెంటల బుజ్జమ్మ నూతన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకొని నేడు గృహ ప్రవేశం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు పెంటల బుజ్జమ్మ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో నేడు స్వంత ఇంటి కల సాకారం అయ్యిందని తెలిపారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు







Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# మంత్రిని కలిసిన టీఎన్జీవోల సంఘం నాయకులు

**కరీంనగర్ ప్రతినిధి (సతీష్) నీలగిరి వార్త:**

హుస్నాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమం మరియు రవాణా శాఖ మంత్రివర్యులు పోన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడిన సత్యనారాయణ స్వామి వ్రతం కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమానికి మంత్రివర్యుల ప్రత్యేక ఆహ్వానం మేరకు టీఎన్జీవోల సంఘం ప్రతినిధుల బృందం హాజరై, మంత్రి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందజేశారు. మంత్రి పై సత్యనారాయణ స్వామి వారి కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని సంఘం తరపున ఆకాంక్షించారు. అలాగే, ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించినందుకు మంత్రినీ టీఎన్జీవోల సంఘం హర్షపూర్వక శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సంగేం లక్షణ్ రావు, కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహ స్వామి, కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మారుపాక రాజేష్ భరద్వాజ్, నాయకులు భగవాన్ రెడ్డి, పవన్, వేణు తదితరులు పాల్గొన్నారు.



# చెక్కులు పంపిణీ చేసిన సిఎండి ఎన్. బలరామ్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

కోటి రూపాయల ప్రమాద బీమా పథకం ఈ రోజు దేశానికి ఆదర్శప్రాయంగా మారిందని సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ .బలరామ్ పేర్కొన్నారు. కొత్తగూడెం లోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ పాల్గొన్నారు. వివిధ ప్రమాదాలలో మృతి చెందిన మహమ్మద్ అబ్దుల్ అజీమ్ కుటుంబ సభ్యులకు కోటి రూపాయలు, మృతుడు బట్టు రాజేశ్వర రావు కుటుంబ సభ్యులకు 40.00 లక్షల ప్రమాద బీమా చెక్కులను బలరామ్ అందజేశారు. ఈ సందర్భంగా బలరామ్ మాట్లాడుతు ప్రభుత్వ సంస్థల్లో ఎక్కడ లేని విధంగా సింగరేణి సంస్థ తొలిసారిగా బ్యాంక్ యాజమాన్యంతో మాట్లాడి కోటి 25 లక్షల రూపాయల ప్రమాద బీమా పథకాన్ని సింగరేణిలో అమలు జరపడం జరిగిందని అన్నారు. సింగరేణిలో అమలు జరుగుతున్న భీమా పథకాన్ని అసోం, ఉత్తర ప్రదేశ్ తదితర రాష్ట్రాలతో పాటు కోల్ ఇండియాలో కూడా అమలులోకి తెచ్చారని అని అన్నారు. బీమా రంగంలో విప్లవాత్మక పథకంతో సింగరేణి ముందు అడుగు వేయడంలో రాష్ట్ర ప్రభుత్వం సహకారం ఎంతో ఉందని అన్నారు. ఉద్యోగులు ఎప్పుడూ సుఖసంతోషాలతో ఉండాలని సంస్థ ఆశిస్తుందని విధి వలయంలో ప్రమాదం జరిగి ఉద్యోగి మృతి చెందితే ఒక్కసారిగా ఆ కుటుంబం పెద్దదిక్కును కోల్పోయి తీవ్ర ఆర్థిక




ఇబ్బందులకు గురవుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో బ్యాంక్ యాజమాన్యంతో మాట్లాడి శాలరీ అకౌంటు ఉన్న ప్రతి ఒక్కరికి ప్రమాద బీమా సౌకర్యాన్ని అమలు జరపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఆపరేషన్) ఎల్ వి సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) కే వెంకటేశ్వర్లు, డైరక్టర్ (పా) గౌతమ్ పోట్రు ఐఏఎస్, ఎస్.బి.ఐ. రీజనల్ మేనేజర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

# మధురమైన జ్ఞాపకాలతో మహా సమ్మేళనం

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి రెండోవ జూన్ లోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయుల ఆత్మీయ మహా సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏరియా జీఎం మేనేజర్ ఎన్. రాధాకృష్ణ, మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, లింగం సుధాకర్ రెడ్డి, పతకమూరి శ్రీనివాస్ రావు, డాక్టర్ కె విష్ణువర్ధన్ రావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీఎం రాధాకృష్ణ, మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు మాట్లాడుతు హిందూ సంస్కృతి సంప్రదాయాలను, దేశ భక్తి, కథలు, ఆత్మీయత, మర్యాద, గౌరవం, మంచి ఆచారాలను పిల్లలకు బోధించడంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్య సంస్థలు మంచి గుర్తింపు పొందాయి అని అన్నారు. దేశభక్తులు, దైవ భక్తులు, సమాజానికి ఉపయోగ పడే వ్యక్తి నిర్మాణం జరగాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ సుదీర్ఘ కాలం అనంతరం బాల్య మిత్రులు ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకోవడం జీవితంలో మధురమైన ఘట్టం అని అన్నారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు చెప్పు ప్రయోజకులుగా తీర్చిదిద్దిన అప్పటి గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు



డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (డి.ఎం.ఎస్) సుంకి రత్నాకర్, పూర్వ విద్యార్థి పరిషత్ సి రాజిరెడ్డి, పూర్వ విద్యార్థి పరిషత్ గుండం అశోక్ కుమార్, విభాగ్ కార్యదర్శి దహేగాం గోవిందరావు, జిల్లా కార్యదర్శి సూరం లక్ష్మీనారాయణ, పాఠశాల అధ్యక్షులు బండారు సూరిబాబు, కార్యదర్శి దాసరి రాములు, పూదారి సత్యనారాయణ, పూర్వ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆదివాసి జాగృతి జిల్లాఅధ్యక్షుడిగా కుతాడి శ్రీనివాస్

**కరీంనగర్ ప్రతినిధి**

**(సతీష్) నీలగిరి వార్త**



తెలంగాణ ఆదివాసి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు సమక్షంలో తెలంగాణ జాగృతి అధినేత్రి కల్వకుంట్ల కవిత చేతుల మీదుగా కండువా కప్పి తెలంగాణ ఆదివాసి జాగృతి ఎస్టి కరీం నగర్ జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా నియమించడం జరిగింది. కుతాటి శ్రీనివాస్ మాట్లాడుతూ సామాజిక తెలంగాణ లక్ష్యంగా పోరాడుతున్న కవిత బాటలో నడుస్తామని , నన్ను నియమించినందుకు జాగృతి అధీ నేత్రి కవిత , ఆదివాసి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు , జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్.రూప్సింగ్ , జాగృతి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ , సహకరించిన తోటి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# తిమ్మాపూర్ లో షార్ట్ ఫిలిం ప్రారంభించిన సొల్లు అజయ్ వర్మ

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

తిమ్మాపూర్ గ్రామంలో ఆదివారం రోజున తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ నా పెద్ద కొడుకు చాలా మంచోడు షార్ట్ ఫిలిం అనే షార్ట్ ఫిలిం ను క్లాప్ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా అజయ్ వర్మ మాట్లాడుతూ ఒక మంచి సందేశతాత్మక సినిమాను ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో దర్శకులు అక్కెన భాస్కర్ ఈ షార్ట్ ఫిలింకు శ్రీకారం చుట్టడం సంతోషకరమన్నారు. ఈ సినిమాలో బంధాలను తల్లిదండ్రులు , కొడుకు కోడలు మధ్య అనురాగాలు ఆప్యాయతలను, బాధ్యతలను తెలియజేసే విధంగా షార్ట్ ఫిలిం ఉంటుందని చిత్ర దర్శకుడు ఈ సందర్భంగా తెలియజేశారు. తెలియజేశారు. ఈ సినిమాలో నటీనటులు అలేఖ్య , రాధా కిషన్ తెలంగాణ లక్ష్మి పెద్ద , సర్వర్ బై తిరుపతి, సమ రసింహారెడ్డి నందు తదితరులు నటిస్తున్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో కవితలతో విద్యార్థులు

## సునీత ప్రయాకర్ రావు ఆధ్వర్యంలో

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

జిల్లాలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గట్టు దుద్దెనపల్లి మండలం మానకొండూరు లో తెలుగు హిందీ భాషా దినోత్సవ సందర్భంగా32 మంది విద్యార్థుల చేత 53 కథలతో "హరివిల్లు – ఇంద్రధనస్సు " తెలుగు, హిందీ రెండు భాషలలో ఆవిష్కరించడం జరిగింది . పుస్తక%శీ% సునీత ప్రయాకర్ రావ్ సంపాదకీయం లో ప్రధానోపాధ్యాయుల సందేశం, ఉపాధ్యాయుల అభిప్రాయాలతో పాటు సమీక్ష పి అశోక్ చేశారు. ఈ పుస్తకాన్ని ప్రపంచ విద్యార్థుల దినోత్సవం మరి భారతదేశ 11వ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా నేషనల్ ప్రెసిడెంట్ గురుష్ విద్యార్థులు మరియు పేరెంట్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారు కళాభారతి ఆడిటోరియంలో నిర్వహించారు. హరివిల్లు పుస్తకాన్ని మెచ్చుకుంటూ అది రాసిన విద్యార్థిని విద్యార్థులు అందరిని కూడ ప్రశంసిస్తూ వారికి బెస్ట్ స్టూడెంట్స్ అవార్డ్స్ ని అందిస్తూ, అడవిలో పుస్తకాన్ని ప్రచురించి ప్రజల ముందుకు తీసుకువచ్చినందుకు వారి ఉపాధ్యాయురాలు సునీత ప్రయాకర్ రావు ఉపాధ్యాయురాలు సునీత ప్రయాకర్ వాసుని కి ఇంటర్నేషనల్ బెస్ట్ టీచర్ గా కూడా అవార్డుని ప్రధానం చేశారు.



# 'శ్రీఆంజనేయకరుణామృతం 'పుస్తకావిష్కరణ

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

సీనియర్ జర్నలిస్ట్ డీఆర్ఎస్ నరేంద్ర రచించిన శ్రీ ఆంజనేయ కరుణామృతం పుస్తకాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాచిగూడ లోని జాగృతి భవన్ లో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. జూబ్లీహిల్స్ లో అసెంబ్లీ ఉప ఎన్నికల్లో కులం, మతం, డబ్బు ప్రభావితం చేసిందన్నారు. ఎంఐఎం మద్దతుతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందాడని ఆయన అన్నారు. తెలంగాణలో ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే భవిష్యత్తు ఎలా ఉంటుందో ఊహించుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. డిజిటల్ ఎంత అభివృద్ధి చెందుతున్నా ప్రింట్కు ఉన్న ప్రత్యేకతే వేరన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదివి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి డాక్టర్ ఎన్. గౌతంరావు, సాహిత్య పరిశోధకులు డాక్టర పి.భాస్కర యోగి, రచయిత డాక్టర్ ఏ. మల్లేష్, స్థానిక కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రతిభ కనబరిచిన విశ్వనాథ్ చెస్ అకాడమీ విద్యార్థి

**కరీంనగర్ ప్రతినిధి (సతీష్) నీలగిరి వార్త**



కొమురం భీం జిల్లా అసిఫాబాద్ లో 15న అర్జున చారిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాసవి భవన్ లో జరిగిన 33 వ వార్షిక తాటిపల్లి గోపాలకృష్ణ రాష్ట్రస్థాయి ఓపెన్ చెస్ టోర్నమెంట్ లో విశ్వనాథ్ చెస్ అకాడమీకి చెందిన విద్యార్థి చిట్టుమల్ల కశ్యప్ ఓపెన్ విభాగంలో ఆరు రౌండ్లకు గాను ఆరు రౌండ్లు సీని యర్ క్రీడాకారులపై సైతం విజయం సాధించి మొదటి స్థానం కైవసం చేసుకున్నాడని అకాడమీ డైరెక్టర్ అంతగిరి విశ్వనాథ్ ప్రసాద్ అభినందనలు తెలియజేశారు. స్విస్ లీగ్ పద్ధతిలో జరిగిన ఈ చెస్ పోటీల్లో పలు జిల్లాల నుండి సీనియర్ రేటెడ్ క్రీడాకారులతో కలిపి మొత్తంగా 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు అని తెలియజేశారు. ఈ సందర్భంగా కషప్ ని జిల్లా సమాఖ్య బాధ్యులు అంతగిరి రాజేంద్రప్రసాద్, సీనియర్ కోచ్ కొప్పర్తి శివయ్య , తల్లిదండ్రులు మారుతి సంధ్య తోపాటుగా చెస్ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# రోడ్డు ప్రమాదంలో తోట సత్తన్న మృతి

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**



మంచిర్యాల జిల్లా మందమర్రి నాగపూర్ హైదరాబాద్ జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. కేకే5 గని పై విధులు నిర్వహిస్తున్న తోట సతీష్ కార్మికులకు ప్రియమైన సత్తన్న అంటూ పిలుచుకుంటారు. సహచర కార్మికులకు, ఉద్యోగులకు అండగా ఉంటూ వయసుతో సంబంధాలు లేకుండా అందరితో కలిసిపోయేవారు. ఆదివారం ఉదయం పెద్దపల్లిలో జరిగిన ఓ వివాహానికి మిత్రులతో కలిసి వెళ్ళారు సతీష్. తిరిగి వస్తున్న సమయంలో మందమర్రి బురద గూడెం కేంద్రంగా నడుచుకుంటూ రోడ్డు దాటుతున్న క్రమంలో మంచిర్యాల వైపు వెళ్తున్న కారు ఢీకొట్టడంతో సతీష్ మృతి చెందరు. విషయం తెలుసుకున్న పట్టణ సిఐ శశిధర్ రెడ్డి, ఎస్సై రాజశేఖర్ నిముషాల వ్యవధిలో ఘటన స్థలానికి చేరుకున్నారు. మృతుడి అల్లుడు సాయి చరణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# బాధితుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ నాయకులు

## బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**





రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ఇటీవల మరణించిన "గుర్రం దుర్గయ్య" కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మరియు పోతు అనిల్ రవి తదితరులు పాల్గొన్నారు వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లెకు చెందిన "వనపర్తి మహేందర్" (38) ఇటీవల ఆకస్మికంగా మరణించగా వారి దశ దిన కర్మ సందర్భంగా, వారి చిత్ర పటానికి పూలు వేసి నివాళులర్పించిన లిబీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి గుడిసె అనిల్ నాయకులు తదితరులు ఉన్నారు.

# సోలార్ ప్లాంట్ ప్రారంభించిన సి అండ్ ఎండీ ఎన్. బలరామ్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**



ఇల్లందు ఏరియాలోని టేకులపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన రూఫ్ టాప్ ఆన్ గ్రిడ్ సోలార్ ప్రాజెక్ట్ ను సింగరేణి సి అండ్ ఎండీ ఎన్. బలరాం నాయక్ ప్రారంభించారు. సోలార్ ప్లాంట్ నిర్మాణం, పనితీరు, ఉత్పత్తి సామర్థ్యం వంటి అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించి ఏరియా జీఎం వి.కృష్ణయ్యతో సోలార్ ప్రాజెక్ట్ కు సంబంధించిన సాంకేతిక అంశాలు, శక్తి ఆదా సామర్థ్యం, భవిష్యత్ విస్తరణ ప్రణాళికల పై చర్చించారు. అనంతరం రేగళ్లపాడు లోని లైబ్రరీ భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టూ.జి.యం. డిరామస్వామి, కె..ఓ.సి.పి.ఓ. గోవిందా రావు, డి.జి.యం (పర్సనల్) అజ్మీర తుకారాం, డి.జి.యం (సివిల్) రవికుమార్, డి.జి.యం. ఐ ఇ డి ప్రభాకర్, డి.జి.యం (వర్క్ షాప్) నాగరాజు, తుకారాం తదితరులు తెలిపారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయులకు సన్మానం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రోటరీ క్లబ్ ఆడిటోరియంలో జాతీయ పాత్రికేయ దినోత్సవాన్ని పురస్కరించుకొని రోటరీ క్లబ్ కామారెడ్డి ఆధ్వర్యంలో పాత్రికేయులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పట్టణ ఎస్ హెచ్ఓ నరహరి,రోటరీ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ జైపాల్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ని రంతరం కృషి చేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తున్న పాత్రికేయుల సేవలు వెలకట్టలేని వారిని సన్మానించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు. సమాజంలో జరుగుతున్న ప్రతి విషయాన్ని తెలియజేస్తూ, ప్రజలను చైతన్య పరుస్తున్న పాత్రికేయులు నేటి సమాజంలో కీలకపాత్రను పోషిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి రంగ వెంకటేశ్వర్లు గౌడ్, రోటరీ క్లబ్ అధ్యక్షులు యాచం శంకర్,ప్రధాన కార్యదర్శి సబ్బని కృష్ణ హరి,కోశాధికారి పర్ష వెంకటరమణ,వ్యాఖ్యాత అంబీర్ మనోహర్ రావ్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, ప్రోగ్రాం ప్రోగ్రాం చైర్మన్ పోల బోయిన సత్యం,రొటీరియన్స్ రాజ నరసింహం,నాగభూషణం,నవీన్, విజయ్,పాత్రికేయులు పాల్గొనడం జరిగింది.






# సమర్థవంతమైన విధులకు గుర్తింపుగా తాసిల్దార్ చిరంజీవికి ఘన సత్కారం

**మార్కాపురం, నవంబరు 16. నీలగిరి వార్తా ప్రతినిధి.**

మోంథా తుఫాన్ ప్రభావ సమయంలో మండలంలో ప్రజలకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకొని విధులను అత్యంత నిబద్ధతతో నిర్వ హించి నందుకు మార్కాపురం తాసిల్దార్ చిరంజీవికి ఘన సన్మానం లభించింది. జిల్లా కలెక్టర్ రాజబాబు ఆయన్ని ప్రత్యేకంగా సత్కరించి, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. విపత్తు నిర్వహణలో తాసిల్దార్ చూపిన అప్రమత్తత, సమన్వయ సామర్థ్యం, ప్రజల భద్రత కోసం తీసుకున్న వేగవంతమైన చర్యలను కలెక్టర్ ప్రత్యేకంగాఅభినందించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, ఎస్పీ విజయ హర్ష వర్ధన్ రాజు, అలాగే పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు. అధికారుల సమన్వయంతో మండలంలో విపత్తు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవడంలో చిరంజీవి చేసిన పని ప్రశంసనీయమని వారు పేర్కొన్నారు.




# కార్తీక మాస వన భోజనాలలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం గ్రామంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్య వైశ్య మిత్ర మండలి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తిక మాస వన భోజనాలల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు నిర్వాహకులకు శు భాకాంక్ష తెలిపారు అనంతరం ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ప్రభుత్వ విప్ కు ఆలయ అర్చకులు వేదో ఆశీర్వచనం అందించారు స్వామి వారి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని ఆది శ్రీనివాస్ విప్ వేడుకొన్నారు ఇచట ఆర్య వైశ్య మిత్ర మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# అనైతిక చర్యలకు పాల్పడితే శాఖ పరమైన చర్యలు తప్పవు

ఏ. విశ్వనాథం , కానిస్టేబుల్ పై సస్పెషన్ వేటు.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సమయంలో ఏ. విశ్వనాథం, పోలీసు కానిస్టేబుల్-2078 (ప్రస్తుతం గాంధారి ) కామారెడ్డి పోలీస్ స్టేషన్ లో ఉన్న ఒక బజాజ్ పల్సర్ ద్విచక్ర వాహనం 6686) ను ఎలాంటి అనుమతి లేకుండా బయటకు తీసుకువెళ్లి తన వ్యక్తిగత అవసరాల కోసం ఉపయోగించడమే కాకుండా ప్రశాంత్ అనే వ్యక్తికి చెందిన ఒక మెకానిక్ షాప్ వద్ద ఉంచినాడు. పోలీసు స్టేషన్ లో ఉన్న వివిధ రకాల వాహనాలను చెక్ చేస్తున్న విషయం తెలుసుకున్న ఏ. విష్వనాథం, పోలీసు కానిస్టేబుల్-207 ఉదయం సమయంలో ఆ వాహనాన్ని తిరిగి తీసుకువచ్చి కామారెడ్డి పోలీస్ స్టేషన్ లో నిలిపి వెళ్లిపోయారు. ఈ విషయం జిల్లా ఎస్పీ కి నివేదిక రావడముతో ఏ. విశ్వనాథం, పోలీసు కానిస్టేబుల్ చేసిన చర్య అత్యంత అభ్యంతరార్థకమైనదని మరియు పోలీసు శాఖ ప్రతిష్టను అగౌరవపరిచే విధంగా ఉన్నందున సస్పెండ్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాల్సిన బాధ్యత ఉన్న ప్రతి పోలీసు సిబ్బంది నిజాయితీ, నైతికత, నియమాలను కచ్చితంగా పాటించాలి. స్టేషన్‌కు చెందిన వాహనాన్ని అనుమతి లేకుండా వ్యక్తిగత అవసరాలకు వినియోగించడం పూర్తిగా అనైతికం మరియు విధులకు విరుద్ధం.ఇలాంటి చర్యలపై ఎలాంటి సడలింపు ఉండదు. క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై శాఖ పరమైన కఠిన చర్యలు తప్పవు."

# రాష్ట్రంలో పాలన సక్రమంగా సాగడం లేదు

వైసీపీ నేత గౌస్ మోహిద్దీన్ డిమాండ్

**మార్కాపురం నవంబర్ 16.**
**నీలగిరి వార్తా ప్రతినిధి.**



రాష్ట్రంలో పాలన సక్రమంగా సాగట్లేదని మండిపడ్డ వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్, టిడిపి ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమ పథకాలు సరిగా అందడం లేదని సయ్యద్ గౌస్ మొయి ద్దీన్ డిమాండ్ చేశారు. మెడికల్ కాలేజీ భవ నాల నిర్వహణను ప్రభుత్వమే చేపట్టాలని, వాటిని ప్రైవేటు పరం చేస్తే పేదలకు వైద్యం అధికంగా భారం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. గౌస్ మోహిద్దీన్ స్పష్టం చేశారు. వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రజల కోసం అనేక పథకాలు అమలు చేశారని, అయితే చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తరుణం నుంచి ప్రజల కోసం ఒక్క కార్యక్రమం కూడా ముందుకు రాలేదని ఆయన విమర్శించారు. టీడీపీ కూటమి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసమే పనిచేస్తోందని ఆరోపించిన ఆయన, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోందని, ప్రజలకు ఇచ్చిన హామీలను సీఎం పక్కన పెట్టే ప్రయత్నం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. కరోనా మహమ్మారి సమయంలో కూడా అనేక సంక్షేమ పథకాలను జగన్ ప్రభుత్వం అమలు పరిచిన విషయాన్ని గుర్తుచేసిన గౌస్ మోహిద్దీన్, జగన్ పాలనతో పోలిస్తే ప్రస్తుతం ప్రజలు కూటమి పాలనపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో త్వరలోనే వైసీపీ అధికారంలోకి వస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# సామాజిక న్యాయం కోసం డిమాండ్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మందమర్రి పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్వర్యంలో ఆదివారం సామాజిక న్యాయం కోసం బీ.సీ రన్ ఫర్ జస్టిస్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి కోల్ బెల్ట్ రోడ్డు మీదిగా మార్కెట్ ఏరియాలో పరుగు తీసారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు సకినాల శంకర్ మాట్లాడుతు బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42% రిజర్వేషన్లు అమలు చేయాలని అన్నారు. జనాభా దామాషా ప్రకారం రావలసిన హక్కుల కోసం న్యాయ పోరాటం చేస్తామని అన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో రాజకీయ పోరాటం చేయకుంటే భవిష్యత్తు తరాలకు అన్యాయం చేసినట్లు అవుతుందని అన్నారు. బీసీ ఉద్యమాన్ని అణచివేయాలని పన్నుతున్న బీసీ వ్యతిరేకులు కుట్రలు, కుతంత్రాలు చేస్తుంటే మౌనంగా ఉండకుండా ప్రశ్నించాల్సిన బాధ్యత బీసీల అందరిపై ఉందని అన్నారు. బీసీ బిల్లు పై పార్లమెంట్లో చర్చ పెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందుకోసం రాజ్యాంగాన్ని సవరణ చేసి 9వ, షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నేరేళ్ల వెంకటేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి బత్తుల సతీష్ బాబు, ఉపాధ్యక్షులు దేవరపల్లి ప్రభాకర్, ఏదుల పురం రాజు, గట్ల సారంగపాణి, మడ్డి వేణుగోపాల్, జమాల్పూర్ నర్సోజి, మునిశెట్టి సత్యనారాయణ, పొలు సంపత్, మేడ గోని శంకర్, పోలు కుమార్, రాజలింగు, చింతల రమేష్, సిహెచ్. మహేందర్, మేడి రాజు, సముద్రాల శ్రీనివాస్, ఒడ్నాల ప్రభాకర్, ప్రసాద్, రామ్ చందర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తకు కన్నీటి వీడ్కోలు: మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే మదన్ మోహన్:

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ , యూత్ కాంగ్రెస్ నాయకులు
సతీష్ అంత్యక్రియల సందర్భంగా చూపిన నిబద్ధత, సేవా గుణం
అభినందనీయం. ఎమ్మెల్యే మదన్ మోహన్ గొప్పదనం

**నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి:**

నిజమైన నాయకుడు తాడ్వాయి మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సతీష్ హఠాన్మ రణం చెందగా, ఎమ్మెల్యే మదన్ మోహన్ హుటాహుటిన దేవునిపల్లికి చేరుకోవడం కార్యకర్తలపై ఆయనకున్న మమకారాన్ని తెలియజేస్తుంది. మానవత్వం మూర్తీభవించింది: దికేవలం అధికారికంగా పాల్గొనకుండా, సాధారణ కార్యకర్తలా కాంగ్రెస్ నాయకులతో కలిసి దివంగత సతీష్ పాడెను మోయడం ద్వారా ఆయన తనలోని గొప్ప మానవత్వాన్ని, భావోద్వేగాన్ని చాటుకున్నారు.సతీష్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పడం ద్వారా.. ఆయన కేవలం ఎమ్మెల్యేగానే కాకుండా, ఆ కుటుంబానికి ఒక పెద్ద దిక్కులా అండగా నిలిచారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో పార్టీ గెలుపులో సతీష్ కృషిని ప్రస్తావించి, ఆ కృషి మరువలేనిది అని ప్రకటించడం ద్వారా ఆయన కార్యకర్తలకు ఇచ్చే విలువ తెలుస్తోంది. భవిష్యత్తుకు భరోసా: ది"పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుంది" అని హామీ ఇవ్వడం, కష్టకాలంలో కూడా పార్టీ కార్యకర్తలను విస్మరించబోమనే గట్టి భరోసా నియోజకవర్గ నాయకత్వానికి ఇస్తుంది.మదన్ మోహన్ చూపిన ఈ నిబద్ధత, కార్యకర్తలకు ఇచ్చే గౌరవం ఆయన నాయకత్వానికి తెలియజేస్తుందని కార్యకర్తలు వ్యక్తపరిచారు.



# జగిత్యాలలో వివాహ వేడుకల్లో పాల్గొన్న బీసీ సాధికారిత సంఘం నేతలు కొండ దేవయ్య పొలాస నరేందర్

జగిత్యాల జిల్లాలో బీసీ సాధికారిత సంఘం పటిష్టత కమిటీల సభ్యత్వ
నమోదు గురించి చర్చ కొండ దేవయ్య పటేల్ అధ్యక్షులు రాష్ట్ర
మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షులు బీసీ సాధికారిత
సంఘం పొలాస నరేందర్ జిల్లా అధ్యక్షులు బీసీ సాధికారిత
సంఘం ఉమ్మడి కరీంనగర్ ఉత్తర తెలంగాణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

జగిత్యాలలో మున్నూరుకాపు సంఘం సీనియర్ నాయకులు బారతపు లింగారెడ్డి కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొన్న కొండ దేవయ్య పటేల్ రాష్ట్ర అధ్యక్షులు మున్నూరు కాపు సంఘం,రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం తో పాటు పొలాస నరేందర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు,మున్నూరు కాపు సంఘ నాయకులు సిరిపురం రాజేశం,బందారి రాజ్ కుమార్, ఆకుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు వివాహ వేడుకల్లో పాల్గొన్న అనంతరం జగిత్యాల జిల్లాలో బీసీ సాధికారిత సంఘం పటిష్టత గురించి,కమిటీల నియామకం గురించి డిసెంబర్ 12 న వేములవాడ పుణ్యక్షేత్రంలో ప్రారంభించనున్న బీసీ సాధికారిత సంఘం సభ్యత్వ నమోదు గురించి చర్చించడం జరిగిందని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు.



# ఇప్పుడు వాటి సరసన రామోజీ ఫిలింసిటీ కూడా చేరింది: సీఎం రేవంత్ రెడ్డి

రామోజీరావు 89వ జయంతి సందర్భంగా
ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానం
రామోజీ ఫిల్మ్ సిటీ తెలంగాణకు నాలుగో
అద్భుతం అన్న సీఎం రేవంత్ రెడ్డి
ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ముఖ్య
అతిథిగా హాజరు
తెలుగు సినిమా ఎదుగుదలలో ఆర్ఎఫ్‌సీ
పాత్రను కొనియాడిన ముఖ్యమంత్రి
ఈనాడు, ఈటీవీ తెలుగు ప్రజల జీవితంలో
భాగమయ్యాయని వ్యాఖ్య
రామోజీ ఆశయాలను కొనసాగిస్తున్న
కుటుంబాన్ని అభినందించిన రేవంత్

**నీలగిరి వార్త పతినిధి**

రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు రామోజీరావు 89వ జయంతిని పురస్కరించుకుని రామోజీ ఎక్సలెన్స్ అవార్డులు-2025 ప్రదానోత్సవం హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. రామోజీ ఫిల్మ్ సిటీని రాష్ట్రానికి 'నాలుగో అద్భుతం'గా అభివర్ణిస్తూ ప్రశంసలు కురిపించారు. ఈ వేడుకలో రామోజీరావు దార్శనికతను, ఆయన సేవలను ప్రముఖులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హాజరయ్యారు. ఆయనతో పాటు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ మహేశ్ వర్మ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, రామ్ మోహన్ నాయుడు, మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ తదితర రాజకీయ, పారిశ్రామిక, సినీ రంగ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రామోజీ గ్రూప్ సంస్థలు తెలంగాణకు గర్వకారణమని కొనియాడారు. "హైదరాబాద్‌కు చారిత్రకంగా చార్మినార్, గోల్కొండ కోట వంటి అద్భుతాలు ఉన్నాయి. ఆధునిక యుగంలో హైటెక్ సిటీ మరో అద్భుతంగా నిలిచింది. ఇప్పుడు వాటి సరసన రామోజీ ఫిల్మ్ సిటీ నాలుగో అద్భుతంగా చేరింది. ఇది తెలంగాణకు దక్కిన గొప్ప ఆస్తి" అని ఆయన పేర్కొన్నారు. రామోజీ స్ఫూర్తిని కొనసాగిస్తూ ఈ అవార్డులను ఏర్పాటు చేసిన వారి కుటుంబ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. తెలుగు సినిమా పరిశ్రమ ఎదుగుదలలో రామోజీ ఫిల్మ్ సిటీ పోషించిన పాత్రను రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఒకప్పుడు నంది అవార్డులతో పరిమితమైన తెలుగు సినిమా, నేడు ఆస్కార్ స్థాయికి చేరిందంటే



అందుకు రామోజీ ఫిల్మ్ సిటీ, ఇక్కడి స్టూడియోలు అందించిన చేయూత ఎంతో ఉంది" అని వివరించారు. ఈనాడు పత్రిక 50 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భాన్ని గుర్తుచేస్తూ, రామోజీరావు తెలుగు ప్రజల దినచర్యలో భాగమైపోయారని అన్నారు. "ప్రతిరోజూ ఉదయం ఈనాడు చదవడం, రాత్రి ఈటీవీ వార్తలు చూడటాన్ని ఆయన ఒక అలవాటుగా మార్చారు. ఇది రాజకీయ నాయకులకు సైతం ఒక వ్యసనంగా మారింది" అని తెలిపారు. తాను కూడా రోజూ ఈనాడు చదువుతానని, రాత్రి 9 గంటలకు ఈటీవీ వార్తలు చూస్తానని సీఎం తన వ్యక్తిగత అనుభవాన్ని పంచుకున్నారు. రామోజీరావు తన జీవితంలో ప్రతి రంగంలో 'నెంబర్ వన్'గా నిలవడానికి రోజుకు 18 గంటలు శ్రమించారని, ఆయన స్ఫూర్తి అందరికీ ఆదర్శమని రేవంత్ రెడ్డి కొనియాడారు.

# తొలి టెస్టులో ఘోర పరాజయం... డబ్ల్యూటీసీ పట్టికలో టీమిండియా డౌన్

ఈడెన్ గార్డెన్స్ టెస్టులో భారత్‌పై దక్షిణాఫ్రికా ఘనవిజయం30 పరుగుల తేడాతో టీమిండియా ఓటమి15 ఏళ్ల తర్వాత భారత గడ్డపై సఫారీల టెస్టు గెలుపుడబ్ల్యూటీసీ పట్టికలో రెండో స్థానానికి ఎగబాకిన దక్షిణాఫ్రికా నాలుగో స్థానానికి పడిపోయిన భారత్‌కెప్టెన్ బవుమా, స్పిన్నర్ హార్మర్ సఫారీ విజయంలో కీలకంప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27 సైకిల్‌లో టీమిండియాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన తొలి టెస్టులో భారత్‌పై 30 పరుగుల తేడాతో చారిత్రక విజయం సాధించిన సఫారీ జట్టు, పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి ఎగబాకింది. ఈ విజయంతో దక్షిణాఫ్రికా ఖాతాలో 24 పాయింట్లు చేరగా, వారి పర్సంటేజ్ ఆఫ్ పాయింట్స్ 66.67కి పెరిగింది. మరోవైపు ఈ ఓటమితో టీమిండియా నాలుగో స్థానానికి పడిపోయింది. ప్రస్తుతం భారత పీసీటీ 54.17గా ఉంది. ఆస్ట్రేలియా అగ్రస్థానంలో కొనసాగుతుండగా, శ్రీలంక మూడో స్థానానికి పరిమితమైంది.స్పిన్‌కు అనుకూలించిన పిచ్‌పై జరిగిన ఈ ఉత్కంఠ పోరులో దక్షిణాఫ్రికా అన్ని విభాగాల్లోనూ అద్భుత ప్రదర్శన చేసింది. ఈ విజయంతో రెండు టెస్టుల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అంతేకాకుండా, భారత గడ్డపై 2010 తర్వాత సఫారీలకు ఇదే తొలి టెస్టు విజయం కావడం గమనార్హం.124 పరుగుల స్వల్ప లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్, సఫారీ స్పిన్నర్ల ధాటికి 93 పరుగులకే కుప్పకూలింది. స్పిన్నర్ సైమన్ హార్మర్ (4/21) మరోసారి తన మాయాజాలంతో భారత బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టగా, కేశవ్ మహారాజ్ కీలక సమయాల్లో వికెట్లు పడగొట్టాడు. లెఫ్టార్మ్ సీమర్ మార్కో యన్సెన్ ఓపెనర్లను పెవిలియన్ చేర్చడంతో భారత్ ఏ దశలోనూ కోలుకోలేకపోయింది. మెడ గాయం కారణంగా రెగ్యులర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఈ మ్యాచ్‌కు దూరమవడం కూడా జట్టుపై ప్రభావం చూపింది.వాషింగ్టన్ సుందర్ (31), అక్షర్ పటేల్ (26) కాసేపు పోరాడినప్పటికీ, కీలక సమయంలో సుందర్‌ను మార్క్రమ్, అక్షర్‌ను కేశవ్ మహారాజ్ ఔట్ చేయడంతో భారత ఓటమి ఖాయమైంది. ఈ విజయంతో దక్షిణాఫ్రికా క్యాంప్‌లో సంబరాలు అంబరాన్నంటాయి.అంతకుముందు, రెండో ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా అద్భుత పోరాట పటిమ కనబరిచాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా, మరో ఎండ్‌లో క్రీజులో పాతుకుపోయి అజేయంగా 55 పరుగులు చేశాడు. 91 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన జట్టును ఆదుకున్నాడు. కార్బిన్ బాష్‌తో కలిసి ఎనిమిదో వికెట్‌కు కీలకమైన 44 పరుగులు జోడించి, జట్టుకు గౌరవప్రదమైన స్కోరు అందించాడు. ఈ భాగస్వామ్యమే మ్యాచ్ ఫలితాన్ని నిర్దేశించింది. ఈ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లోనూ 4 వికెట్లు తీసిన సైమన్ హార్మర్, మొత్తంగా 8 వికెట్లతో దక్షిణాఫ్రికా విజయంలో కీలక పాత్ర పోషించాడు.ఈ ఏడాది ఆరంభంలో లార్డ్స్‌లో ఆస్ట్రేలియాను ఓడించి డబ్ల్యూటీసీ టైటిల్ గెలిచిన దక్షిణాఫ్రికా, ఇప్పుడు భారత గడ్డపై అవే ఫామ్‌ను కొనసాగించడం వారి ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేసింది. ఇరు జట్ల మధ్య రెండో టెస్టు శనివారం నుంచి గువహటిలోని ఏసీఏ స్టేడియంలో ప్రారంభం కానుంది.





# బుమ్రా, బవుమా వివాదం ముగిసినట్టేనా...!

కోల్‌కతా టెస్టులో భారత్‌పై దక్షిణాఫ్రికా ఘన విజయం‘బౌనా’ అంటూ బుమ్రా చేసిన వ్యాఖ్యలపై రేగిన దుమారంమ్యాచ్ అనంతరం బవుమాతో మాట్లాడిన జస్ప్రీత్ బుమ్రాఇద్దరి మధ్య సంభాషణకు సంబంధించిన ఫోటో వైరల్‌భారత్‌తో జరిగిన తొలి టెస్టులో దక్షిణాఫ్రికా 30 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ ఫలితం కంటే, మైదానంలో చోటుచేసుకున్న ఓ వివాదం, ఆ తర్వాత క్రీడాస్ఫూర్తిని చాటిన ఓ సంఘటన ఎక్కువగా చర్చ నీయా ంశమైంది. మ్యాచ్ తొలి రోజున భారత పేసర్ జస్ప్రీత్ బుమ్రా, సఫారీ కెప్టెన్ టెంబా బవుమాను ఉద్దేశించి ‘బౌనా’ (పొట్టివాడు) అనడం వివాదాస్పదం కాగా, మ్యాచ్ ముగిసిన వెంటనే ఇద్దరూ మాట్లాడుకుంటున్న ఫోటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా నిర్దేశించిన 124 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడంలో భారత జట్టు విఫలమైంది. కేవలం 93 పరుగులకే ఆలౌట్ అయి ఓటమిని చవిచూసింది. దీంతో 15 ఏళ్ల తర్వాత భారత గడ్డపై దక్షిణాఫ్రికా టెస్టు విజయాన్ని నమోదు చేసింది.అసలేం జరిగిందంటే?దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో బుమ్రా బౌలింగ్‌లో బవుమాపై ఎల్బీడబ్ల్యూ అప్పీల్ వచ్చింది. డీఆర్ఎస్ తీసుకోవడంపై వికెట్ కీపర్ రిషబ్ పంత్‌తో చర్చిస్తూ బుమ్రా.. “బౌనా భీ హై” (అతను పొట్టిగా కూడా ఉన్నాడు) అని అన్న మాటలు స్టంప్ మైక్‌లో రికార్డయ్యాయి. హిందీలో ‘బౌనా’ అనే పదాన్ని మరుగుజ్జు లేదా పొట్టివారిని అవమానకరంగా పిలవడానికి వాడతారు. ఇది కాస్తా వివాదానికి దారితీసింది.అయితే, మ్యాచ్ ముగిసిన వెంటనే బుమ్రా నేరుగా బవుమా వద్దకు వెళ్లి మాట్లాడటం అందరి దృష్టిని ఆకర్షించింది. ఇద్దరూ నవ్వుతూ మాట్లాడుకోవడం, వారి మధ్య ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేసింది. ఈ ఘటనతో వివాదానికి తెరపడినట్లయింది. ఈ ఓటమితో రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 0-1తో వెనుకబడింది. సిరీస్‌ను సమం చేయాలంటే గువాహటిలో జరిగే రెండో టెస్టులో తప్పక గెలవాల్సిన పరిస్థితి ఏర్పడింది.



# టీమిండియా దారుణ ఓటమిపై సోషల్ మీడియాలో భగ్గుమన్న అభిమానులు

ఈడెన్ టెస్టులో దక్షిణాఫ్రికా చేతిలో భారత్ ఘోర పరాజయంస్వల్ప లక్ష్య ఛేదనలో 93 పరుగులకే కుప్పకూలిన టీమిండియాస్పిన్‌ను ఎదుర్కోవడంలో జట్టు వైఫల్యంపై ఫ్యాన్స్ తీవ్ర ఆగ్రహం15 ఏళ్ల తర్వాత భారత గడ్డపై దక్షిణాఫ్రికాకు టెస్టు విజయంకెప్టెన్ బవుమా పోరాట పటిమను కొనియాడుతున్న అభిమానులుసిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచిన దక్షిణాఫ్రికాకోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్.. స్వదేశంలో టీమిండియాకు కంచుకోట లాంటిది. కానీ, ఇక్కడే భారత్ ఊహించని, ఘోర పరాజయాన్ని చవిచూసింది. దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టెస్టులో 30 పరుగుల తేడాతో ఓటమి పాలవడం అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసింది. జట్టు ప్రదర్శన, ఎంపిక, వ్యూహాలపై సోషల్ మీడియా వేదికగా విమర్శల వర్షం కురుస్తోంది. స్వదేశంలో, అదీ స్పిన్‌కు అనుకూలించే పిచ్‌పై భారత బ్యాటర్లు ఇలా చేతులెత్తేయడంపై ఫ్యాన్స్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జట్టు సన్నద్ధత, వ్యూహాలు, స్పిన్‌ను ఎదుర్కొనే సామర్థ్యంపై అభిమానులు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. జట్టులో లోపాలు మరోసారి బట్టబయలయ్యాయని, ఈ పరాజయం కచ్చితంగా జట్టుకు ఓ హెచ్చరిక లాంటిదని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఈ మ్యాచ్‌లో కేవలం 124 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనలో భారత బ్యాటింగ్ ఆర్డర్‌పేకమేడలా కూలిపోయింది. మూడో రోజైన ఆదివారం, 35 ఓవర్లలో కేవలం 93 పరుగులకే ఆలౌటైంది. దీంతో దక్షిణాఫ్రికా 30 పరుగుల తేడాతో చారిత్రక విజయాన్ని అందుకుంది. ఈ గెలుపుతో 15 ఏళ్ల తర్వాత భారత గడ్డపై దక్షిణాఫ్రికా టెస్టు మ్యాచ్ గెలిచినట్లయింది. రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచింది.

# ఈడెన్ గార్డెన్స్ లో దక్షిణాఫ్రికా సంచలనం... తొలి టెస్టులో టీమిండియా ఓటమి

కోల్‌కతా టెస్టులో భారత్‌పై దక్షిణాఫ్రికా ఘన విజయం30 పరుగుల తేడాతో టీమిండియా ఓటమి124 పరుగుల లక్ష్య ఛేదనలో 93 పరుగులకే ఆలౌట్‌నాలుగు వికెట్లతో భారత్‌ను దెబ్బతీసిన సైమన్ హార్మర్15 ఏళ్ల తర్వాత భారత గడ్డపై సఫారీల టెస్టు గెలుపురెండు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచిన దక్షిణాఫ్రికాఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన తొలి టెస్టులో దక్షిణాఫ్రికా జట్టు సంచలనం సృష్టించింది. 124 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనలో భారత బ్యాటింగ్ లైనప్‌ను 93 పరుగులకే కుప్పకూల్చి 30 పరుగుల తేడాతో చారిత్రక విజయాన్ని అందుకుంది. ఆఫ్ స్పిన్నర్ సైమన్ హార్మర్ (4/21) తన స్పిన్ మాయాజాలంతో టీమిండియా పతనాన్ని శాసించాడు. ఈ విజయంతో రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో దక్షిణాఫ్రికా 1-0 ఆధిక్యంలో నిలిచింది. సరిగ్గా 15 ఏళ్ల తర్వాత భారత గడ్డపై దక్షిణాఫ్రికాకు ఇదే తొలి టెస్టు విజయం కావడం విశేషం.మూడో రోజు ఆటలో 124 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆరంభం నుంచే కష్టాలు తప్పలేదు. పిచ్ బౌలర్లకు సహకరిస్తున్న పరిస్థితుల్లో 100కు పైగా లక్ష్యం ఎప్పుడూ కఠినమేనని రుజువైంది. మెడ సర్జరీ కారణంగా ఆసుపత్రిలో చేరిన శుభ్‌మన్ గిల్ సేవలను టీమిండియా కోల్పోయింది. దక్షిణాఫ్రికా బౌలర్లు కట్టుదిట్టంగా బంతులు వేయడంతో భారత బ్యాటర్లు పరుగులు చేయడానికి తీవ్రంగా ఇబ్బందిపడ్డారు. ముఖ్యంగా సైమన్ హార్మర్ తన అద్భుతమైన బౌలింగ్‌తో భారత బ్యాటింగ్ ఆర్డర్‌ను ముక్కలు చేశాడు. అతనికి మార్కో జాన్సెన్ (2/15), కేశవ్ మహరాజ్, ఐడెన్ మార్క్రమ్ తలో వికెట్ తీసి చక్కటి సహకారం అందించారు.అంతకుముందు, రెండో ఇన్నింగ్స్‌లో కెప్టెన్ టెంబా బవుమా (55 నాటౌట్) బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌తో దక్షిణాఫ్రికాను ఆదుకున్నాడు. కార్బిన్ బాష్‌తో కలిసి అతను నెలకొల్పిన 44 పరుగుల భాగస్వామ్యం జట్టుకు 123 పరుగుల ఆధిక్యాన్ని అందించడంలో కీలకపాత్ర పోషించింది.

# వాళ్లిద్దరి భాగస్వామ్యమే కొంపముంచింది: టీమిండియా ఓటమిపై పంత్

ఈడెన్ గార్డెన్స్ టెస్టులో టీమిండియాపై దక్షిణాఫ్రికా ఘన విజయం124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించడంలో విఫలమైన భారత్30 పరుగుల తేడాతో గెలిచి చరిత్ర సృష్టించిన సఫారీ జట్టుబవుమా-బోష్ భాగస్వామ్యమే మ్యాచ్‌ను మలుపు తిప్పిందన్న పంత్15 ఏళ్ల తర్వాత భారత గడ్డపై దక్షిణాఫ్రికాకు టెస్టు గెలుపురెండు మ్యాచ్‌ల 1-0 ఆధిక్యంలో నిలిచిన దక్షిణాఫ్రికాకోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టెస్టులో టీమిండియా అనూహ్య ఓటమిని చవిచూసింది. 124 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనలో భారత బ్యాటర్లు చేతులెత్తేయడంతో 93 పరుగులకే ఆలౌట్ అయింది. ఫలితంగా, దక్షిణాఫ్రికా 30 పరుగుల తేడాతో చారిత్రక విజయాన్ని అందుకుంది. సుమారు 15 ఏళ్ల తర్వాత భారత గడ్డపై టెస్టు మ్యాచ్ గెలిచి సఫారీ జట్టు సంబరాల్లో మునిగిపోయింది. ఈ విజయంతో రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచింది.మ్యాచ్ అనంతరం టీమిండియా తాత్కాలిక కెప్టెన్ రిషబ్ పంత్ ఓటమికి గల కారణాలను విశ్లేషించాడు. దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా, కార్బిన్ బోష్ మధ్య నెలకొన్న 44 పరుగుల భాగస్వామ్యమే తమ ఓటమికి దారితీసిందని అంగీకరించాడు.







# నా పేరుతో వాట్సాప్‌లో మోసాలు.. జాగ్రత్తగా ఉండండి: అదితి రావు హైదరీ

ఫొటోషూట్‌ల కోసం ఫొటోగ్రాఫర్లకు మెసేజ్‌లు చేస్తున్న గుర్తుతెలియని వ్యక్తితాను వ్యక్తిగత నంబర్ నుంచి ఎవరినీ సంప్రదించనని అదితి స్పష్టంపనులన్నీ తన టీమ్ ద్వారానే జరుగుతాయని వెల్లడిఆ నంబర్‌తో ఎవరూ మాట్లాడవద్దని, అనుమానం వస్తే తన టీమ్‌కు చెప్పాలని సూచనప్రముఖ నటి అదితి రావు హైదరి తన పేరుతో వాట్సాప్‌లో కొందరు మోసాలకు పాల్పడుతున్నారని అభిమానులను, ఇండస్ట్రీ వర్గాలను హెచ్చరించారు. తన ఫొటోను ప్రొఫైల్ పిక్చర్‌గా పెట్టుకుని, ఓ గుర్తుతెలియని వ్యక్తి ఫొటోగ్రాఫర్లను సంప్రదిస్తూ ఫొటోషూట్‌ల గురించి మాట్లాడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని ఆమె తెలిపారు. ఈ విషయంపై తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. “కొంతమంది నా దృష్టికి తెచ్చిన ఓ విషయాన్ని మీతో పంచుకోవాలనుకుంటున్నాను. వాట్సాప్‌లో ఎవరో నా ఫొటో పెట్టుకుని, నేనే అన్నట్లుగా ఫొటోగ్రాఫర్లకు మెసేజ్‌లు చేస్తున్నారు. అది నేను కాదు. నేను వ్యక్తిగతంగా ఎవరినీ ఇలా సంప్రదించను. నా పనులన్నీ నా టీమ్ చూసుకుంటుంది” అని ఆమె స్పష్టం చేశారు. అలాగే, “దయచేసి ఆ నంబర్‌తో ఎవరూ మాట్లాడొద్దు. అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే నా టీమ్‌కు తెలియజేయండి. నాకు అండగా నిలుస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు” అని అదితి తన పోస్టులో పేర్కొన్నారు. అభిమానులు, సహచరులు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. ఇటీవల నెట్‌ఫ్లిక్స్‌లో వచ్చిన ‘హీరామండి: ది డైమండ్ బజార్’ వెబ్ సిరీస్‌లో అదితి రావు హైదరి నటనకు మంచి ప్రశంసలు దక్కాయి. తెలంగాణలోని వనపర్తి రాజవంశానికి చెందిన అదితి, ఇటీవల వనపర్తి చీరల పునరుద్ధరణ కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం కూడా తెలిసిందే.



# హీరోల్లా మేమెందుకు చేయకూడదు : నటి కామాక్షి

అల్లరి నరేశ్‌తో కలిసి ‘12ఎ రైల్వే కాలనీ’లో నటించిన కామాక్షిఇదొక ప్రేమకథతో కూడిన సస్పెన్స్ థ్రిల్లర్ అని వెల్లడిఈ చిత్రంలో నా పాత్ర చాలా కీలకమైనది అంటున్న నటిఅల్లరి నరేశ్, కామాక్షి భాస్కర్ల జంటగా నటించిన చిత్రం ‘12ఎ రైల్వే కాలనీ’. నాని కాసరగడ్డ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఈ నెల 21న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కామాక్షి భాస్కర్ల సినిమా విశేషాలను పంచుకున్నారు. ఈ చిత్రం మంచి ప్రేమకథతో కూడిన ఒక బిగువైన కథనంతో సాగే సస్పెన్స్ థ్రిల్లర్ అని ఆమె తెలిపారు. “తర్వాత ఏం జరుగుతుందోనన్న ఆసక్తిని రేకెత్తిస్తూ సినిమా సాగుతుంది. ఇందులో నేను ఆరాధన అనే పాత్రలో కనిపిస్తాను. ఈ పాత్ర లేకపోతే ఈ కథే లేదు. సినిమా చూసిన తర్వాత ప్రతి ఒక్కరికీ నా పాత్ర గుర్తుండిపోతుంది” అని కామాక్షి ధీమా వ్యక్తం చేశారు. తన సినీ ప్రయాణం గురించి మాట్లాడుతూ .. విజయ్ సేతుపతి, శ్రీవిష్ణు, సుహాస్ వంటి హీరోలు అన్ని రకాల పాత్రలు చేస్తున్నారని, హీరోయిన్లు కూడా అలా ఎందుకు చేయకూడదని తాను సవాల్‌గా తీసుకుని విభిన్నమైన పాత్రలు ఎంచుకుంటున్నానని తెలిపింది. గత ఐదేళ్లలో ‘విరూపాక్ష’, ‘పొలిమేర’ వంటి చిత్రాలు తనకు మంచి పేరు తెచ్చిపెట్టాయని పేర్కొంది.



# మీరు కూడా మీ హీరోలాగే క్రమశిక్షణ కలిగినవాళ్లు: రాజమౌళి

వారణాసి ఈవెంట్ విజయవంతంపై రాజమౌళి, మహేశ్ బాబు హర్షంఈవెంట్‌లో కొన్ని సమస్యలు తలెత్తినా ఫ్యాన్స్ ఓపికగా ఉన్నారన్న రాజమౌళిమహేశ్ అభిమానులు తమ హీరోలాగే క్రమశిక్షణతో ఉన్నారని ప్రశంససుదూర ప్రాంతాల నుంచి వచ్చిన అభిమానులకు, మీడియాకు జక్కన్న ధన్యవాదాలుఅభిమానులు చూపిన ప్రేమకు, ఆప్యాయతకు మహేశ్ బాబు కృతజ్ఞతలుత్వరలోనే మళ్లీ కలుస్తానని అభిమానులకు మాటిచ్చిన మహేశ్దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి, సూపర్‌స్టార్ మహేశ్ బాబు కాంబినేషన్‌లో రాబోతున్న భారీ చిత్రం ‘వారణాసి’ కోసం అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించి నిన్న హైదరాబాదులో జరిగిన ‘గ్లోబ్‌ట్రాటర్’ ఈవెంట్‌కు అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమం అనంతరం రాజమౌళి, మహేశ్ బాబు సోషల్ మీడియా వేదికగా అభిమానులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈవెంట్ గురించి రాజమౌళి స్పందిస్తూ మహేశ్ బాబు అభిమానులపై ప్రశంసల వర్షం కురిపించారు. “వారణాసి ఈవెంట్ కోసం సుదూర ప్రాంతాల నుంచి ప్రయాణించి వచ్చిన మహేశ్ అభిమానులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. దాదాపు 3 కిలోమీటర్లు చలిలో నడిచి వచ్చారు. మా వైపు నుంచి కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తినా, మీ సహనం ఎక్కడా తగ్గలేదు. ఒక్క విషయం చెప్పాలి... మీరు కూడా మీ అభిమాన హీరోలాగే ఎంతో క్రమశిక్షణతో ఉన్నారు. మద్దతుగా నిలిచిన ప్రతి తెలుగు సినిమా ప్రేక్షకుడికి నా కృతజ్ఞతలు” అని రాజమౌళి తన పోస్టులో పేర్కొన్నారు. అనంతరం మహేశ్ బాబు కూడా ఈవెంట్‌పై స్పందించారు. “అభిమానులు చూపించిన ప్రేమ, ఎనర్జీని స్వీకరిస్తున్నాను. మా ‘వారణాసి’ సినిమాను ప్రపంచానికి అందిస్తున్నాం. దూరం నుంచి వచ్చి మా బృందంపై ఇంత ఆప్యాయత చూపిన నా అభిమానులకు, మీడియాకు, ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. త్వరలోనే మళ్లీ మీ అందరినీ కలుస్తాను” అని మహేశ్ బాబు ట్వీట్ చేశారు.



# అదొక చేదు అనుభవం: మంచు లక్ష్మి

15 ఏళ్ల వయసులో లైంగిక వేధింపులు ఎదుర్కొన్నానన్న మంచు లక్ష్మి పబ్లిక్ బస్సులో తొలి ప్రయాణంలోనే దారుణ ఘటనసెలబ్రిటీ కుటుంబం నుంచి వచ్చినా తప్పలేదని ఆవేదనసామాన్య మహిళల కష్టాలు తలచుకుంటే భయమేస్తోందని వ్యాఖ్యమహిళల భద్రతపై సమాజం దృష్టి పెట్టాలని పిలుపునటి, నిర్మాత మంచు లక్ష్మి తన జీవితంలో జరిగిన ఓ చేదు అనుభవాన్ని పంచుకున్నారు. 15 ఏళ్ల వయసులో పబ్లిక్ బస్సులో ప్రయాణిస్తున్నప్పుడు తనకు లైంగిక వేధింపులు ఎదురయ్యాయని, ఆ భయంకర ఘటన తనను ఇప్పటికీ వెంటాడుతోందని ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. సెలబ్రిటీ కుటుంబం నుంచి వచ్చిన తనకే ఇలాంటి పరిస్థితి ఎదురైతే, సామాన్య మహిళల పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందోనని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నప్పుడు తాను ఎప్పుడూ సొంత వాహనంలోనే ప్రయాణించేదాన్నని, బాడీగార్డులు ఉండేవారని లక్ష్మి గుర్తుచేసుకున్నారు. అయితే, పరీక్షల హాల్ టికెట్ల కోసం స్కూల్ యాజమాన్యం విద్యార్థులను పబ్లిక్ బస్సులో తీసుకెళ్లిందని వెల్లడించారు. అదే తన మొదటి బస్సు ప్రయాణమని, ఎంతో ఉత్సాహంగా ఉన్న సమయంలో ఓ వ్యక్తి తనను అసభ్యంగా తాకడంతో షాక్‌కు గురయ్యానని ఆమె తెలిపారు. ఆ క్షణంలో ఏం జరిగిందో కూడా తనకు అర్థం కాలేదని, భయంతో వణికిపోయానని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.